


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 4-4-2024 పేజీలు 13
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# కరెంట్ కష్టాలు..!

-సమాచారం చెప్పని విద్యుత్ ఉద్యోగులు
-మధ్యాహ్నం 2 గంటల నుంచి
-రాత్రి 7 గంటల వరకూ నరకమే
-పట్టించుకోని ఎన్ఎస్టీఎల్ విద్యుత్ ఉద్యోగులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్ :**ఎండా కాలం ఆరంభంలోనే విశాఖ వాసులకు విద్యుత్ ఉద్యోగులు చెమటలు పట్టిస్తున్నారు. సమస్య ఎక్కడ వచ్చిందో చెప్పేందుకు సైతం వినియోగదారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ పరిస్థితి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ వారి కార్యాలయం ఎన్ఎస్టీఎల్ సెక్షన్‌లో మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 7 గంటల వరకూ ఉంది. ఆ తర్వాత కూడా విద్యుత్ అంతరాయంతో స్తానిక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా వచ్చి అలా పోవడం, లో వోల్టేజీతో విద్యుత్ పరికరాలు మిగతా 2లో

# 34 ఏళ్లగా 'వలస'

# గుప్పిట్లో 'విశాఖ'..!

-1991 నుంచి ఎంపీలుగా స్థానికేతరులే..
-చైతన్యవంతులైన విశాఖ ప్రజలు
-ఈసారైనా స్థానిక 'మంత్రం' పని చేస్తుందా..!
- వలసవాదులకే 'పట్టం' కడతారా..


ఎంవీవీఎస్ మూర్తి


సుబ్బరామిరెడ్డి


ఎన్ జనార్ధనరెడ్డి


కంభంపాటి హరిబాబు


డి పురంధరేశ్వరి


ఎంవీవీ సత్యనారాయణ

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, మేజం ¯న్యూస్ :**విశాఖ ప్రజలు ప్రతీ ఎన్నిక ల్లోనూ వినూత్నంగా తీర్పునిస్తుంటారు. ఈ సారి పట్నం ప్రజలు ఎవరికి పట్టం కడతారోనన్న టెన్షన్ అందరిలోనూ వ్యక్తమవు తోంది. జాతీయ పార్టీల అభ్యర్థుల సంగతి అటుంచితే ఇప్పుడు ప్రాంతీయ పార్టీల అభ్యర్థుల మధ్యనే పోటీ హెూరాహెూరీగా ఉంది. టీడీపీ నుంచి ఎం. శ్రీ భరత్ బరిలో ఉండగా...వైఎస్ఆర్‌సీపీ నుంచి గాజువాక గారాల పట్టి బొత్స ఝాన్సీ పోటీ చేస్తోంది. విశాఖలోనే పుట్టి పెరిగిన స్తానిక అమ్మాయిని తానేనంటూ ఝాన్సీ ప్రచారం చేసుకుంటోంది. కానీ టీడీపీ అభ్యర్థి మాత్రం ఎటూ మిగతా 2లో

# ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్‌లో ఏం జరిగింది?

- వ్యక్తిగత రుణ మంజూరులో అవకతవకలు!
- అంతర్గత విచారణలో మూడు కోట్ల కుంభకోణం!
- ఏమీ లేదంటున్న బ్యాంక్ అధికారులు..



నరసన్నపేట, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్ : నరసన్నపేట పట్టణం లోని ఎస్బిఐ బజార్ బ్రాంచ్ శాఖలో వ్యక్తిగత రుణాలు మంజూ రులో అక్రమాలు జరిగాయని వార్తలు ఊహగానాలు, వెలువెత్తుతున్నాయి. అసలు బ్యాం కులో ఏం మిగతా 2లో

# అభివృద్ధిని చూసి ఓటేయండి


12లో

# దివ్యాంగులను కించపరిచేలా మాట్లాడవద్దు

పిల్లలను ఎన్నికల కార్యక్రమాల్లో వినియోగించకూడదు
రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో విభిన్న ప్రతిభావంతులను కించపరిచే పదాలను వాడవద్దని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. కుంటి మిగతా 2లో

# నేను స్థానికుడిన్ని.. అన్ని సమస్యలు పరిష్కరిస్తాను : అమర్‌నాథ్



**గాజువాక,ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :**నేను గాజువాక స్థానికుడినే గాజువాక లో ఉన్న సమస్యలన్నీ నాకు తెలుసు అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది అని గాజువాక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. జీవీఎంసీ 73 వ వార్డు సనత్ నగర్ లోని వార్డ్ కార్పొరేటర్ భూపతి రాజు సుజాత, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన 73 వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మిగతా 2లో



# 4ఏళ్లగా 'వలస' గుప్పిట్లో 'విశాఖ'..!

**మొదటిపేజీ తరువాయి**

చెప్పుకోలేక కూటమి బలమే మహా బలంగా నమ్ముకుంటున్నారు. అయితే ఇప్పుడు కూటమిలో కుమ్ములాటలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. బీజేపీ, జనసేన అభ్యర్థులు కలసికట్టుగా పైపైకి కనిపిస్తున్నా లోలోన మాత్రం అంత దమ్మున్న నేతల్లా కనిపించడం లేదన్నది ఆ పార్టీలోనే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మరో పక్క బీజేపీ మాత్రం రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావుకు విశాఖ ఎంపీ సీటు కేటాయించాలని కొత్త రాగం అందుకున్నారు. ఆ పార్టీలోని కొందరు సీనియర్ నేతలు గత కొద్ది రోజులుగా ఈ రాగాన్ని అందుకోవడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితిలో టీడీపీ అంతర్మథనంలో పడింది. ఇప్పటికే అనకాపల్లి, అరుకు పార్లమెంట్ స్థానాలను కూటమి సభ్యులుగా చేజిక్కించుకున్న బీజేపీ ఇప్పుడు విశాఖ కోసం కూడా గట్టిగానే పట్టుబడుతోందనే వాదన వినిపిస్తోంది.

1991 నుంచి నేటి వరకూ నాన్ లోకలే..!

2019 ఎన్నికల్లో శ్రీ భరత్ భారీగానే ఓట్లు కొల్లగొట్టాడు. కానీ ఆ ఎన్నికల్లో గెలిచేంతగా మాత్రం ఓట్లను చేజిక్కించుకోలేక చతికిలపడ్డాడు. అప్పట్లో బీజేపీ నుంచి పురంధేశ్వరి, జనసేన నుంచి మాజీ సీబీఐ అధికారి వీవీ లక్ష్మీనారాయణలు పోటీలో ఉండగా 4,32,492 ఓట్లను రాబట్టుకుని సమీప వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యన్నారాయణపై కేవలం 4414 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఆ ఎన్నికల్లో ఇద్దరూ నాన్ లోకల్ అభ్యర్థులే కావడం గమనార్హం. కేవలం ఎంవీవీ సత్యన్నారాయణ 0.03 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అంతకు ముందు కూడా విశాఖ నుంచి వరుసగా స్థానికేతరులే గెలిచారు. 2014లో బీజేపీ నుంచి కంభంపాటి హరిబాబు, 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి దగ్గుబాటి పురంధేశ్వరి, 2004లో కాంగ్రెస్ నుంచి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, 1999లో టీడీపీ నుంచి ఎంవీవీఎస్ మూర్తి, 1998, 1996లలో కాంగ్రెస్ నుంచి టి. సుబ్బరామి రెడ్డి, 1991లో టీడీపీ నుంచి ఎంవీవీఎస్ మూర్తి విశాఖ ఎంపీగా గెలిచారు. వీరంతా స్థానికేతరులే కావడం గమనార్హం. అంతకు ముందు 1971లో పీవీజీ రాజు, 1977లో ద్రోణంరాజు సత్యన్నారాయణ, 1980లో కొమ్మూరి అప్పల స్వామి(దొర), 1984లో భాట్టం శ్రీరామ్మూర్తి, 1999లో ఉమా గజపతిరాజు తదితరులు మాత్రమే స్థానికులుగా విశాఖ వాసుల మన్ననలందుకున్నారు. ఆ తర్వాత అంతా స్థానికేతరులే విశాఖ పార్లమెంట్‌ను ఏలారు.

# కరెంట్ కష్టాలు..!

**మొదటిపేజీ తరువాయి**

కాలిపోవడం వంటి ఇబ్బందులు మాధవధార, ఆర్అండ్‌బీ, మురళీనగర్, బర్మా కాలనీ, ఎన్జీఓస్ కాలనీ, కంచరపాలెం, సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్, వైభవ వెంకటేశ్వర ఆలయం, పాలిటెక్నిక్ కాలేజీ, బిర్లా జంక్షన్, వుడా కాలనీ, వంటి ప్రాంతాల్లో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కరెంట్ పోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడ్డారు. విద్యుత్ ఎప్పుడు వస్తాదో తెలీక తీవ్ర ఆందోళన చెందారు. ఎన్ఎస్‌టీఎల్ ఆఫీస్ వద్దకు స్తానిక విద్యుత్ వినియోగదారులు వచ్చి అక్కడి ఉద్యోగులను అడిగినప్పుడు సంతృప్తికరంగా సమాధానాలు రావడం లేదని అక్కడికి వెళ్లిన ప్రజలు వాపోయారు. తక్షణమే విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యను ఎక్కడ ఉన్నా సత్వరమే పరిష్కరించి ప్రజలకు విద్యుత్ పంపిణీ అందించవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య ఇక్కడ కాదు సింహాచలంలో ఉందని సదరు ఎన్ఎస్టిఎల్ విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన ఉద్యోగులు చెబుతున్నారు. ఇక్కడ చూస్తే అందరూ ప్రశాంతంగానే ఇక్కడ కూర్చుని ఉన్నారు. సమస్య గురించి ఫోన్ కాల్ చేసినప్పుడు కూడా కనీసం 20 సార్లు గాను ఒకసారి కూడా ఫోను కలవలేదు తిరిగి చేసే సదుపాయం కూడా లేదు అని అంటున్నారు . ఇది తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎన్ఎస్టిఎల్ యొక్క విద్యోగుల ముమ్మాటికి అలసత్వమే. దీనికి సంబంధించిన సదరు పై అధికారులు దీనిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలకు సత్వరమే విద్యుత్ అందించగలరని కోరుకుంటున్నారు.

# 39వ వార్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వాలంటీర్లు

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్** :రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోమారు సీఎంగా, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను మరో మారు గెలిపించుకోవాలనే ధ్యేయంతో 39వ వార్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వాలంటీర్లు తమ ఉద్యోగాలకు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామాలకు సంబంధించిన లెటర్లను జీవీఎంసీ జోన్ 4 జోనల్ కమిషనర్ కు అందజేశారు. వాలంటరీ ఉద్యోగానికి రాజీనామా చేసిన వారిలో పోలవరపు వరలక్ష్మి ( 1086201-009), కాకర పవన్ కుమార్ ( 1086200-008), సిమ్మ వినయ్ కుమార్ ( 1086203-011), అయిషా బేగం ( 1086203-003), అబ్దుల్ సలీం ( 1086202-006), కొల్లి కృష్ణ సాయి ( 1086201-011) లు వున్నారు.

# దివ్యాంగులను కించపరిచేలా మాట్లాడవదు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం, గుడ్డి ప్రభుత్వం లాంటి పదాలను వాడటం వల్ల దివ్యాంగుల మనోస్థైర్యం దెబ్బతింటోందని, వారు తీవ్ర మనస్థాపం చెందుతూ తమకు ఈ మేరకు విజ్ఞప్తి చేశారని చెప్పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కూడా ఇతరులను కించపరిచే పదాలను ప్రచారంలో వాడకూడదని స్పష్టం చేశారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ గురించి ముందుగా వివరించారు. జాబితా ప్రకటించిన తరువాత, ఇప్పటివరకు జిల్లాలో సుమారు 10వేల కొత్త ఓటర్లను చేర్చామన్నారు. కొత్త ఓటర్లు ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వరకు అవకాశం ఉందన్నారు. ఇప్పుడు కేవలం ఓట్ల చేర్పింపు మాత్రమే జరుగుతుందని, మిగిలిన వాటికి అవకాశం లేదని తెలిపారు. 18 ఏళ్లలోపు బాల బాలికలను రాజకీయ కార్యకలాపాల్లో వినియోగించకూడదని చెప్పారు. పార్టీల ప్రచారం, పాంప్లెట్లు, జెండాల పంపిణీ, ర్యాలీలు, నినాదాలు ఇవ్వడంతోపాటు, రాజకీయ పార్టీలు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పిల్లలను వినియోగించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల్లో ఉన్న హోర్డింగులను రాజకీయ పార్టీల ప్రచారానికి కేటాయించబోమని తెలిపారు. ప్రయివేటు భవనాలు, ఇళ్లలో ఒక స్టిక్కర్, చిన్నపాటి జెండా లేదా బ్యానర్‌ను పెట్టుకోవచ్చని, అయితే ఆ ఇంటి యజమాని నుంచి అనుమతి పత్రం తీసుకొని, 3 రోజుల్లో సమర్పించాలని సూచించారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు చేసే వ్యయం అంతా పార్టీ ఖాతాలోకి వెళ్తుందని, నామినేషన్ దాఖలు చేసిన తరువాత అభ్యర్థి ఖాతాలో లెక్కిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, వివిధ నియోజకవర్గాల ఆర్ఓలు, నోడల్ ఆఫీసర్లు, తాశిల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నర్సింహరావు, రమేష్‌కుమార్, సోములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బజార్ బ్రాంచ్‌లో ఏం జరిగింది?

**మొదటిపేజీ తరువాయి**

జరిగింది. అనే అనుమానాలు ఖాతాదారులో మొదలయ్యాయి. వ్యక్తిగత ఋణాలు మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్న కొంతమంది ఖాతాదారులు ఋణ మంజూరు లో జరిగిన ఆలస్యము, బ్యాంక్ సిబ్బంది కొర్రీలతో విసిగి వేసారి ఋణ ప్రయత్నాన్ని విరమించుకుంటారు. వారు దరఖాస్తు చేసిన దరఖాస్తులు మిగిలిన పత్రాలు బ్యాంకు సిబ్బంది వద్దే వదిలివేసి వాటి కోసం పట్టించుకోరు. ఆ పత్రాలతో బ్యాంకు ఉద్యోగులు రకరకాల ఋణాలు బ్యాంకు నుండి తక్కువ వడ్డీతో మంజూరు చేయించుకుని, బయట వ్యక్తులకు అప్పులు ఇస్తారు. తిరిగి ఆ ఖాతాలకు నెలవారి జమ చేస్తూ ఉంటారు. ఇలా కొన్ని ఖాతాలో పరిపూర్ణత పొందినా, కొన్ని ఖాతాలలో రుణ చెల్లింపుల్లో తేడాలు జరగడం వల్ల ఇటువంటి పరిస్థితులు ఉత్తన్నమవుతాయి. నరసన్నపేట బజార్ బ్రాంచ్ లో కూడా ఇలాంటి సంఘటనే జరిగిందని వార్తలు వస్తున్నాయి. బ్యాంకు సిబ్బంది, రీజనల్ ఆఫీసులోని కొంతమంది ఉద్యోగుల సహకారంతో సుమారు మూడు కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు అక్రమ ఖాతాలకు నిధులు మళ్ళినట్లుప్రచారం జరుగుతుంది. ఈ విషయాన్ని బయటకు పోకుండా బ్యాంకు అధికారులు జాగ్రత్తపడ్డారు. ఇదంతా బ్యాంకు అంతర్గత వ్యవహారమని ఖాతాదారులకు ఎటువంటి సంబంధం లేదని కొట్టిపారేస్తున్నారు. ఖాతాదారుల వివరాలతో బయటకు వస్తే ఫిర్యాదులు చేస్తే ఎక్కడ ఎంత అవినీతి జరిగిందో బయటపడుతుంది. సామాన్య ప్రజలకు బ్యాంక్ అంటే భయం పుట్టే విధంగా ప్రవర్తించే బ్యాంక్ అధికారులు ఖాతాదారులను మోసం చేసే విషయంలో మాత్రం ఎంతో తెలివిగా ప్రవర్తిస్తుంటారని జిల్లాలో జరిగిన సంఘటనలు ఊతమిస్తున్నాయి. కొద్ది నెలల క్రితం గార ఎస్బిఐ బ్రాంచ్ లోబంగారం తాకట్లో భారీ అవినీతి జరిగింది. ఆ బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు నగలు బ్యాంక్ సిబ్బంది బయటకు తీసుకుపోయి సొంత వినియోగానికి వాడుకోవడం, తాకట్టు పెట్టడం విషయం బయటపడటంతో ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. అది ఇంకా సద్దు మనగాక ముందే నరసన్నపేట లో ఈ సంఘటనవెలుగులోకి వచ్చింది. ఖాతాదారుల విశ్వాసాన్ని పొందవలసిన బ్యాంకులు నమ్మకాన్ని పోగొట్టుకుంటూ అక్రమార్జనకు బ్యాంకు సిబ్బంది అడ్డగా మార్చుకుంటున్నారు. బ్యాంకులపై సామాన్య ప్రజలకు విశ్వాసం పోయేటట్లుబ్యాంకు సిబ్బంది ప్రవర్తన దీనికి ప్రధాన కారణం. ఖాతాదారుల వ్యాపార లావాదేవీలపై ఆధారపడి జీతాలు పొందుతున్న ఉద్యోగులు ఆ ఖాతాదారులకు విలువఇవ్వకుండా ప్రవర్తించే బ్యాంకులు అనేకం కనిపిస్తాయి. కనీస మర్యాదలు ఇవ్వకుండా ప్రవర్తించిన సంఘటనలో కోకోల్లలు బ్యాంక్ సిబ్బంది సామాన్య ఖాతాదారులను గౌరవించి కార్యకలాపాలు కొనసాగించేందుకు ఇంకెంతకాలం పడుతుందో వేచి చూడాలి.

# నేను స్థానికుడిని అన్ని సమస్యలు పరిష్కరిస్తాను : అమర్‌నాథ్

**మొదటిపేజీ తరువాయి**

అమర్ నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి, మా తాత ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారనీ నేను ఇక్కడి నుంచి అనకాపల్లి వెళ్లాను తప్ప, అనకాపల్లి నుంచి ఇక్కడికి రాలేదన్నారు. నేను మీ కుటుంబ సభ్యుడిననీ ఎన్నికల్లో నాకు ఓటేసి గెలిపించే బాధ్యత మీదే అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ కోరారు. తన చిన్నతనం నుంచి గాజువాక ప్రజలతో కలిసిమెలిసి తిరిగానని, ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందని, తనను ఎన్నికల్లో గెలిపిస్తే గాజువాకలో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన అధికారంలోకి వస్తేనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నియోజకవర్గం లో అపరిస్కృతంగా ఉన్న అనే క సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించారని చెప్పారు. ఈ నియోజకవర్గంలో దాదాపు 2000 కోట్ల తో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, గతంలో ఎప్పుడు ఈ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరగలేదని అని అన్నారు. ముఖ్యంగా గాజువాకలోని పలు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించి నాగిరెడ్డి ప్రజలకు ఎంతో మేలు చేశారని చెప్పారు. తన తండ్రి గుర్నాథరావు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు అని చెప్పారు. గుడివాడ వారసుడిగా, మీ కుటుంబాల్లో ఒక సభ్యునిగా తనను భావించి ఈ ఎన్నికల్లో తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ కి ఓటు వేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

**ఇదిగో చంద్రబాబు ట్రైలర్**

చంద్రబాబు అధికారంలోకి వస్తే వృద్ధులకు, వికలాంగులకు అందాల్సిన పింఛన్ అందకుండా చేసి వారిని ఏ విధంగా ఇబ్బంది పెడతాడో ట్రైలర్ చూపిస్తున్నాడని, రాష్ట్రంలో వాలంటీర్లు వ్యవస్థ ద్వారా అర్హులైన వారికి పింఛన్ అందకుండా కుట్ర పన్నుతున్నాడని, వృద్ధులను రోడ్డున పడేసాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో క్రమం తప్పకుండా వాలంటీర్లు వ్యవస్థ ద్వారా పింఛన్లను ఇళ్ళకే అందిస్తే, చంద్రబాబు ఆ వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. వాలంటీర్ల వల్ల ఉపయోగం లేదని చెబుతున్న చంద్రబాబు ఆయన అధికారులకు వస్తే ఈ వ్యవస్థను రద్దు చేయడానికి కూడా వెనకాడని అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేసి వారి వారికి పునర్జన్మ ఇచ్చి, గ్రూపులు కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారని చెప్పారు. అందుకే ఈ ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు బారులు తీరని నిలబడతారని ఆయన చెప్పారు. అంతేకాకుండా ఇచ్చిన మాట ప్రకారం 99 శాతం హామీలను నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవడానికి పేదలు కూడా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అనంతరంఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాకను ఇప్పటికే చాలా వరకు అభివృద్ధి చేశామని భవిష్యత్తులో గాజువాక లోని మరిన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 25 వేల కుటుంబాలకు ఇక్కడ ఇల్లు మంజూరు చేశామని చెప్పారు. ఇది పేదల ప్రభుత్వమని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ భూపతి రాజు సుజాత మాట్లాడుతూ గాజువాక అభివృద్ధి విషయంలో నాగిరెడ్డి చూపిన చొరవ అభినందనీయమని అన్నారు. గురునాథరావు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఈ ప్రాంతంలో ఇళ్లు కాలిపోతే తక్షణం పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చారని చెప్పారు. ఈ వార్డులో వైసిపికి భారీ మెజార్టీ తీసుకొచ్చే బాధ్యత మేము తీసుకుంటామని సుజాత హామీ ఇచ్చారు. భూపతి రాజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి అందరం కలిసికట్టుగా పనిచేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని, అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం వస్తేనే ప్రజలకు గౌరవం పెరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం గజమాలతో అమర్ నాథ్ ను నాగిరెడ్డినీ గజమాలతో భూపతిరాజు శ్రీనివాస్, సుజాత అభిమానులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పల్లా చినతల్లి, రాజన వెంకటరావు, కులుకూరు మంగరాజు మొల్లి చిన్న,మొహమ్మద్ గౌస్, షౌకత్ అలీ, ఆళ్ల శివ గణేష్, ఈగల పార్టీ యువశ్రీ., గొందేసి రమణారెడ్డి, కంది పైడినాయుడు, కరణం వేణుగోపాల్, వి.రామకృష్ణరాజు, గొరుసు సత్యం రెడ్డి, బొట్ట సత్తిబాబు, ప్రభ, కే.వరలక్ష్మి ,వార్డ్ బూత్ లెవెల్ కన్వీనర్లు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

# భీమిలి 3వ వార్డులో అవంతి ప్రచారం



భీమునిపట్నం, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : 17వ రోజు ఎన్నికల ప్రచారం కి భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ యంయల్ఏ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 3వ వార్డు కి విచ్చేసిన సందర్భంగా 3వ వార్డు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో 3వార్డు అప్పికొండ వీధి, చినబజార్ మార్కెట్, తోటవీధి లలో 17 వ రోజు ఎలక్షన్ ప్రచారం ఘనంగా నిర్వహించారు. ప్రచారం కి విచ్చేసిన అవంతికి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం పలకడం జరిగింది. గత 5ఏళ్ళు పాలనలో అవంతి మాకు మాటిచ్చినవి అన్నీ నెరవేర్చారు అంటూ ఏుక్తకంఠంతో పలికి అవంతి పాలనకు జై కొట్టిన చినబజార్ మరియు తోట వీది ప్రజలు.మన గుర్తు ఏంటమ్మా అని అవంతి మహిళా అక్కాచెల్లెళ్ళు ను ప్రజలను అడగగా ఇంకేంటి బాబు మాకోసం మంచిపాలన అందించే ఫ్యాన్ అని అన్నారు.అనంతరం 3వ వార్డు నాయకులు గడప గడపకు వెళ్ళి ప్రజలకు వైసిపి ప్రభుత్వం వస్తే పాలన మునుపటి కంటే మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది అని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవంతి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతి గా ఇచ్చి శాసనసభ కు పంపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో పలికారు.అనంతరం అవంతి ప్రజలు తో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డిది నాది నమ్మిన ప్రజలకు మంచి చేయాలన్నదే మా లక్ష్యం అని,మేము పైన దేవుడ్ని ప్రజలను నమ్ముకున్నామని,నాయకులు కార్యకర్తలు అండదండలే మా విజయానికి శుభపరిణామం అనే నమ్మకం మాది అని,నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన దగ్గర నుండి నేటి వరకు నియోజకవర్గం లో ఉన్న 127 సచివాలయాల్లో ప్రతీ వాడ వాడ లో ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలు సాదర బాదలు నేరుగా తెలుసుకొని చేయగలిగిన పనులు అన్ని సుసంపూర్ణంగా చేయడం జరిగింది అని,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటు తో ఇదే భీమిలి నియోజకవర్గంలో 2700 కోట్లతో అభివృద్ధి మరియు సంక్షేమం క్రింద ఖర్చు చేశామని ప్రజలకు ఎంతో మేలు చేశామని ప్రజల దగ్గర ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎటువంటి అవినీతి లే కన్నా ప్రజల చెంతకే సంక్షేమాన్ని అందిస్తున్నామని, గత 30 సంవత్సరాలుగా లేని అభివృద్ధిని ఈ ఐదు సంవత్సరాలు కాలంలో నేను చేసి చూపానని,ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ఆరోపణలు చేసినా రాబోయే ఎన్నికల్లో గెలిచేది వైసిపి ప్రభుత్వం అని మీరంతా గెలిపే లక్ష్యం గా పని చేయాలని, మహిళా అక్కాచెల్లెళ్ళు కు జగనన్న అన్నింటా పెద్ద పీట వేసారని,ఈరోజు మీకు పదవుల్లో చేయూత పథకం తో మీకు మీరుగా చిరు వ్యాపారవేత్తలు గా ఎదిగేలా చేసిన ఘనత జగనన్నదే అని,మీరే ఆయన గెలుపు క్యాంపనైర్లు గా ఎన్నికల్లో పని చేసి భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను – యంపి అభ్యర్థి గా బొత్సా ఝాన్సీని గెలిపించాలని నేను గెలిస్తే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని,ముందు కంటే మరింతగా భీమిలి ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వైసిపి శ్రేణులు 3వ వార్డు అధ్యక్షులు అల్లిపల్లి నర్సింగ రావు, బోని సంజీవరావు, వై. అచ్చిబాబు, కర్రోతు నాగేంద్ర కుమార్, సన్యాసిరావు, మధు నాయుడు, కదిరి ఎల్లాజీ, శిల్లా కరుణాకర రెడ్డి, చిల్లా భాస్కర రెడ్డి, రాకొటి నర్సింగ రావు, సి.హెచ్. గౌరినాయుడు, రంగా, సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చోడమాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఉమ్మడి అభ్యర్థిలు

అచ్చుతాపురం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్.. మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ చోడమాంబిక అమ్మవారిని బుధవారం ఉమ్మడి అభ్యర్థిలు ఎమ్ పి అభ్యర్థి సిఎమ్ రమేష్, యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరుపు విజయ్ కుమార్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకునేందుకు బుధవారం ఉదయం వచ్చారు. వీరు రాకముందే చోడపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు కర్రి వెంకట రమణ, జనసేన నాయకులు వడిశల సన్యాసి నాయుడు, అచ్చుతాపురం మండలం కాపు సంఘం అధ్యక్షుడు గెంజి రామకృష్ణ గ్రామంలో ఉన్న టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తలును మహిళలును అధిక సంఖ్యలో తరలించారు మండట ఎండను కూడా లెక్క చేయకుండా అదిక సంఖ్యలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు తరిళి వచ్చారు.అనంతరం ఉమ్మడి అభ్యర్థిలు శ్రీ చోడమాంబిక అమ్మవారిని దర్శించుకోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు నాయకులు కర్రి నాగేశ్వరరావు,వడిశల సురేష్,కుంచా రూపేంద్ర, కాకి శ్రీను వాసరావు, కాకి రమణ, కాకి సోము నాయుడు, కాకి అవుతారం,థమ్మ శ్రీను, చండీ పోలావరుపు సన్యాసి రావు,అల్లు దేముడు పితాని రాంబాబు,కర్రి కృష్ణా రావు, అధిక సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు

# 15 మంది వాలంటీర్లు విధుల నుంచి తొలగింపు



**నర్సీపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** నర్సీపట్నం మున్సిపాలిటీలోని 22వ వార్డుకు చెందిన 15 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగిస్తూ నర్సీపట్నం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మరియు మున్సిపల్ కమిషనర్ రవిబాబు మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేస్తూ, తదుపరి చర్యలకై ఎన్నికల రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం సాయంత్రం 22వ వార్డులో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొన్న వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. ముత్యాల దేవి, త్రిపురాల శరత్ కుమార్, గిడుతూరు ధనవాహిని, వర్రి శ్రీదేవి, మిర్చిపాటి ద్వారక, అంకంరెడ్డి ప్రశాంతి, గడప వనజ, కర్రి రమ, కోన సరస్వతి, ఎలమంచిలి స్వాతి, రేలంగి సాయి మరిడి మూర్తి, గాదం రెడ్డి శాంతి, సుర్ల కుమార్, ఆళ్ళ సందీప్ కుమార్, గొర్లె శివ పార్వతి నాయుడు లను విధుల నుంచి తొలగించామని మునిసిపాలిటీ సహాయ రిటర్నింగ్ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మరియు ఆర్డీవో జయరాం మాట్లాడుతూ, సమావేశంపై ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు సమావేశం ప్రాంతానికి వెళ్లారని, ఆ భవనంలో 15 మంది వాలంటీర్లను అధికారులు గుర్తించారని, అన్నారు. వాలంటీర్ల పైనా, అనుమతి లేకుండా సమావేశం నిర్వహణ చేపట్టిన భవన యజమాని పైన ఎన్నికల నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు



## భీమిలి లో 6గురు వాలంటీర్లు రాజీనామా

**భీమునిపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలు రాష్టంలో సీఎంగా జగన్మోహనరెడ్డి ని స్థానికంగా అవంతిని ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీతో గెలిపించాలి అని భీమిలి వాలంటీర్స్ రాంభుక్త ప్రభాకర్ నాయుడు ,కొంకి వెంకటేష్ , అప్పికొండ కృష్ణ , సుంకర వెంకట రత్నం, కాసారపు ప్రసాద్, వాడుమా ధుల వెంకటలక్ష్మి తమ రాజీనామాను స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాల యంలో సి1 గారికి అందించారు

## జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడం ఖాయం

### వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు



నర్సీపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ప్రజలు ఆయననే తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వైఎస్ఆర్సిపి నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అనకాపల్లి ఎంపీ టిడిపి కూటమి అభ్యర్థిగా సీఎం రమేష్ ను ప్రకటించిన నేపథ్యంలో అతనిని తిరిగి కడపకు పార్సెల్ చేయడానికి వారం రోజులు సమీక్షించి అతనికి దీటైన ప్రత్యర్థిగా తనను ఎన్నిక చేశారన్నారు. మాడుగుల నియోజకవర్గాన్ని వైయస్సార్ పార్టీ కంచుకోటగా తయారు చేశానన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఆశించినా, అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా బలమైన ప్రత్యర్థిని ఢీకొనే అవకాశం ఇచ్చిందన్నారు.అనకాపల్లి పార్లమెంట్ ఓటర్లు విజ్ఞులని స్థానికేతులను, డబ్బు సంచులు తెచ్చే అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి తిరిగి వారు ఎక్కడి నుంచి వచ్చారు అక్కడికే పంపిస్తారన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే మనిషినే ప్రజలు ఎన్నుకుంటారన్నారు.ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ గురించి మాట్లాడుతూ, ఎప్పుడు రాజధాని లో కనిపించినా ప్రజా సమస్యల ఫైళ్లను తానే స్వయంగా తీసుకువెళ్తారని, ముఖ్యమంత్రి చేత మంజూరు చేయిస్తూ, లబ్ధిదారులకు అందజేసే వరకు నిద్రపోరన్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే మంచి వ్యక్తి అన్నారు.నియోజకవర్గానికి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినా కూడా ముఖ్యమంత్రితో మాట్లాడి వందల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి మంజూరు చేయించుకున్నకార్యదక్షత ఉన్న ఎమ్మెల్యే గణేష్ ను మరలా గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. సీఎం రమేష్ కు నిన్నటి వరకు అనకాపల్లి ఎక్కడుందో కూడా తెలియదని, ఎన్ని నియోజకవర్గాలు ఉన్నాయో కూడా తెలియదని, పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్న సమస్యలు ఏమిటో కూడా తెలియవన్నారు. అటువంటి వ్యక్తిని ఉమ్మడి కూటమి అభ్యర్థిగా నిలిపిందన్నారు. అతడు రాజకీయ వేత్త కాదని వ్యాపారస్తుడని, పదవిని అడ్డుపెట్టుకొని వేలకోట్లు సంపాదించడమే అతని పని అన్నారు. సంపాదించిన వేల కోట్లతో ఓట్లు కొని గద్దెనెక్కాలని చూస్తున్న సీఎం రమేష్ ఓడించడానికి మనమందరము కృషి చేయాలన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులందరికీ పథకాలు అందించాలని, ఇంటింటికి జరిగిన మేలును ప్రజలకు వివరించా లన్నారు. నర్సీపట్నం నాయకుల%శీ% దరూ నాకు సుపరిచితులేనని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు ఫోన్ చేస్తే అందుబాటులో ఉంటానన్నారు. ఈ పద్ధతి నన్ను సామాన్య కార్యకర్త నుండి ఉప ముఖ్యమంత్రి స్థాయికి తీసుకువచ్చిందన్నారు. పార్లమెంటు సభ్యులుగా తనను, నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఉమాశంకర్ గణేష్ ను గెలిపించడంలో అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం ముత్యాల నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు

## ఉగాది రోజునే యుగం ప్రారంభమైంది

అచ్యుతాపురం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్.. సంవత్సరం అంతా అందరి జీవితాలలో వసంతాలు కురిపించి ఆయురారోగ్యాలు కలుగజే యాలని కోరుకునే రోజు ఉగాది. యుగం ప్రారంభమైంది ఉగాది రోజునే అని "సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ సంయోజకులు బి వి రమణ అన్నారు.రాంబిల్లి మండల సమావేశం కొండవారి పాలెం దుర్గమ్మ ఆలయంలో జరిగింది.ఉగాది ంజునే ముఖ్యంగా రైతులు పొలం పనులు ప్రారంభిస్తారని ,ఆ రోజు నుండి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది అని వాతావరణం లో మార్పులు జరిగి చెట్లు చిగురించటం జరుగుతుందన్నారు.ఉగాది రోజున గ్రామాన్ని శుభ్రం చేసుకుని ప్రతీ దేవాలయం ముందు, ప్రతీ ఇంటి ముందు ముగ్గులు , మామిడి తోరణాలు తో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పండగ జరుపుకోవాలన్నారు.అనంతరం. వసంత నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మండల సంయోజకులు సూరాడ నూకరాజు, చింతకాయల గగన్ కుమార్, గండిబోయిన ప్రేమ్ కుమార్, చేపల పోతురాజు ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

FOR CHANGE OF NAME AND DOB OF FATHER OF SERVING SOLDIERS

I,RAMANAYYA LEGALLY FATHETR OF NAME GOVINDA RAO RATTU PRESENTLY RESIDING AT HOUSE NO.1-4, KITTALAPADU (VILL/POST), HIRAMANDALAM(TEHSIL),SRIKAKULAM(DIST) ,ANDHRA PRADESH (STATE) PIN 532428, HAVE CHANGE MY NAME FROM RAMANAYYA TO **RATTU RAMANAYYA**,MY DATE OF BIRTH IS **01 JAN 1960**VIDE AFFIDAVIT NO 2542 DATE 23 MAR 2024. ATTESTED AT COURT SRIKAKULAM (AP). OBJEC TION IF ANY BE CONVEYED TO THE CONCERNED AUTHORITY WITHIN SEVEN DAYS

**CHANGE OF NAME**

FOR CHANGE OF NAME AND DOB OF MOTHER OF SERVING SOLDIERS

I, ROHINI LEGALLY MOTHER OF NAME GOVINDA RAO RATTU PRESENTLY RESIDING AT HOUSE NO.14, KITTALAPADU (VILL/POST), HIRAMANDALAM (TEHSIL),SRIKAKULAM(DIST) ,ANDHRA PRADESH (STATE) PIN 532428, HAVE CHANGE MY NAME FROM ROHINI TO **RATTU ROHINI,**MY DATE OF BIRTH IS **01 JAN 1965** VIDE AFFIDAVIT NO 2541 DATE 18 MAR2024. ATTESTED AT COURT SRIKAKULAM (AP).OBJECTION IF ANY BE CONVEYED TO THE CONCERNED AUTHORITY WITHIN SEVEN DAYS

**CHANGE OF NAME**

FOR CHANGE OF NAME OF DAUGHTER OF SERVING SOLDIERS

OF SERVING SOLDIERS

I, SUVANYA LEGALLY DAUGHTER OF NAME GOVINDA RAO RATTU PRESENTLY RESIDING AT HOUSE NO.1-4,KITTALAPADU(VILL/POST),HIRAMANDALAM (TEHSIL), SRIKAKULAM (DIST), ANDHRAPRADESH (STATE) PIN 532428, HAVE CHANGE MY NAME FROM SUVANYA TO **RATTU SUVANYA** VIDE AFFIDAVIT NO 2368 DATE 18 MAR 2024. ATTESTED AT COURT SRIKAKULAM (AP). OBJECTION IF ANY BE CONVEYED TO THE CONCERNED AUTHORITY WITHIN SEVEN DAYS

**CHANGE OF NAME**

FOR CHANGE OF NAME AND DOB OF WIFE OF SERVING SOLDIERS

I, BHAVANI LEGALLY WEDDED SPOUSE OF NAME GOVINDA RAO RATTU PRESENTLY RESIDING AT HOUSE NO.1-4, KITTALAPADU (VILL/POST),HIRAMANDALAM (TEHSIL),SRIKAKULAM(DIST) ,ANDHRA PRADESH (STATE) PIN 532428, HAVE CHANGE MY NAME FROM BHAVANI TO **RATTU BHAVANI** ,MY DATE OF BIRTH IS **03 JULY 1990** VIDE AFFIDAVIT NO 2369 DATE 18 MAR 2024. ATTESTED AT COURT SRIKAKULAM(AP).OBJECTION IF ANY BE CONVEYED TO THE CONCERNED AUTHORITY WITHIN SEVEN DAYS

17 సూర్య
విజయనగరం

# మిమ్స్ కార్మికులు అక్రమ అరెస్టు దుర్మార్గం

## సీఐటీయు నాయకులు శంకర్రావు

**బొబ్బిలి, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** మిమ్స్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. మిమ్స్ ఉద్యోగులు, కార్మికుల అక్రమ అరెస్టులకు నిరసనగా పట్టణంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిమ్స్ ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని 62 రోజులుగా ఆందోళన చేస్తే యాజమాన్యం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. మిమ్స్ యాజమాన్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచేందుకు ఆరేళ్ల నుంచి వేతన ఒప్పందం చేయకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు కలుగజేసుకుని వేతన ఒప్పందం చేయాల్సి ఉన్నప్పటికీ చేయడం లేదన్నారు. వైద్య రంగంలో కోట్లాది రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న యాజమాన్యం కార్మికులు, ఉద్యోగులకు ఎందుకు వేతనాలు పెంచడం లేదని ప్రశ్నించారు. గ్రోత్ సెంటర్ మైతాన్ యాజమాన్యానికి ప్రభుత్వం కొమ్ముకాసి కార్మికులపై అక్రమ కేసులు పెట్టి యాజమాన్యానికి కొమ్ముకాశారాని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా అధికారులు జోక్యం చేసుకుని మిమ్స్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు క్రమశిక్షణతో

# కూడిన విద్య అందించాలి

**రేగిడి, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య ను అందించాలని ఎంఇఓ -2 బొత్స ఎరకయ్య ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆమదాలవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలను ఆయన సందర్శించారు.ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళిక, విద్యా బోధన, పిల్లల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు.పిల్లల వర్క్ బుక్స్ దిద్దడం, ప్రత్యేక క్లాసులు తీసుకుని సిలబస్ పూర్తి చేయడం,వాటర్ బెల్ అ మలు తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలను అభివృద్ధి ప థంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వరుణ్ కుమారికి సూచించారు.

# మద్యం బాటిల్స్ పట్టివేత

**రేగిడి, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** మండలం మజ్జి రాముని పేట జంక్షన్ వద్ద మంగళాపేట గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి 16మద్యం సీసాలను బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎన్నికల కోడ్ నిభూలో భాగంగా ఎస్ ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ మేరకు వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

# వడ దెబ్బపై జాగ్రత్తలు పాటించాలి



**కొత్తవలస, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తవలస వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వైద్యాధికారులు గోపాలకృష్ణ సీతల్ వర్మ అన్నారు. ఈమేరకు వియ్యంపేట పీహెచ్ సీ పరిధిలో తుమ్మికాపల్లి లో ప్రజలకు వేసవి లో వడదెబ్బ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. వేసవి లో ఎండలు కి కళ్ళు తిరగడం, జ్వరం ,తల తిరగడం, వాంతులు అవడం,డీహైడ్రే షన్ కి గురి అవడం వంటి లక్షణాలు ఉంటే జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఉదయం 10 గంటలు తర్వాత, సాయంత్రం 4 గంటలు తర్వాత ఎండలో తిరగారాదని, కాళ్లకు చెప్పులు, తలకి టోపీ, కళ్ళకి కళ్లద్దాలు వేసుకోవాలని తెలిపారు. వేసవి లో డీహైడ్రే షన్ కి గురి కాకుండా కొబ్బరి నీరు, బార్లీ, నిమ్మ రసం, ఓ. ఆర్. ఎస్. వంటి ద్రవపదార్థ లు త్రాగాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో హెచ్. వి.పద్మావతి, కామేశ్వరి, ఏ. ఎన్ ఎమ్. జ్యోతి, హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరరావు, ఆశ వర్కర్స్ జగదేశ్వరి, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, దత్తి లక్ష్మి లు పాల్గొన్నారు.

## నేడు కోడూరులో జయహొ బీసీ సమావేశం



**బాడంగి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామంలో నేడు గురువారం ఉదయం 9:30 గంటలకు జయహొ బీసీ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్న ట్లు విజయనగరం పార్లమెంటు బిసి సాధికారత కొప్పల వెలమ జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశ మునకు ముఖ్య అతిథు లుగా తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలఉమ్మడి బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బేబీనాయన, మాజీ శాసనస భ్యులు తెంటు లక్ష్ము నాయు డు సమక్షంలో జరుగుచున్నది, కావున బాడంగి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలబడతా : పైడి

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నా గుర్తింపు లేదు
- ప్రజా సవ చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థిగాపోటీ చేస్తా

**రణస్థలం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పైడి శ్రీనివాసరావు బుధవారం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరికి సుపరిచితుడును, కొన్ని సంవత్సరాలుగా అనేక సామజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరితో పాలు పంచుకొను చున్నానని, నేను వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి వీరవిధేయు డుగా, ఒక సామాన్య కార్యకర్తగా నేటివరకు పని చేసి యున్నాను. ఎచ్చర్ల నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశం తో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు నిర్ణయించుకున్నాను. ఎచ్చెర్ల నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లాలో అత్యంత వెనకబడిన నియోజకవర్గంగా ఉన్నది. ఇక్కడ జిల్లాలోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్ ఉన్నప్పటికీ స్థానికులకు ఎటువంటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక వలసల బాట పడుతున్నారు. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్నప్పటికీ సరైన అభివృద్ధి అవకాశాలు లేక జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్నది. తోటపల్లి, మద్దువలస మిగులు జలాలు అందక వ్యవసా యం దుర్భరంగా ఉన్నది. ఇటువం టి అనేక స్థానిక సమస్యలపై గళం విప్పి పోరాటం చేయుటకు స్వతం త్ర అభ్యర్థిగా పోటీ చేయుటకు నిర్ణ యించుకు న్నాను. నా జీవితంలో అనేక ఒడుదుడుకులు,కష్టనష్టాలు ఎదు ర్కొని ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్నాను. నేను ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గాని, వ్యతిరేకంగా గాని కాదు. కేవలం సమాజ, ప్రజాసేవ చేయుటకు ఈ నిర్ణయం తీసుకున్నాను. నా సేవా కార్యక్రమాలు అనునిత్యం ఇలానే కొనసాగుతాయి. ఇప్పటివరకు నన్ను ఎంతో ప్రేమాభిమానాలతో ఆదరించారు. మీ ప్రేమాభిమానాలు ఎల్లప్పుడు నాపై చూపి నా గెలుపునకు మీ అందరూ ఆశీర్వాదాలు కావాలని మీ అందరినీ కోరుకుంటున్నాను అన్నారు.



# ప్రమాదాలు జరిగితే గాని పట్టించుకోరా?

- ఏళ్లు తరబడిన మార్చని స్తంభాలు
- కొత్త స్తంభాలు వేస్తామని గోతులు తవ్వి వేరొక చోటకు తరలించిన వైనం
- నెలువాడలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్



**రణస్థలం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** విద్యుత్ అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గతంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. రణస్థలం మండలంలో రణస్థలం విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది నేటికీ అదే నిర్లక్ష్యంలో పనిచేస్తున్నారు. విద్యుత్ సమస్య పైన , విద్యుత్ వైర్లు కిందకి వరాలాడేటప్పుడు విద్యుత్తు శాఖ వారికి ఫిర్యాదు చేసిన వారు అంతగా పట్టించుకోక రోజులు, నెలలు తరబడి ఆ సమస్యని అలాగే ఉంచుతున్నారు. ఈలోగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయేటప్పుడు స్పందిస్తారు. గత కొన్ని నెలలుగా పాత స్తంభాలు ఉన్నచోట పోడవైనటువంటి కొత్త స్తంభాలను వేసే విధంగా అన్ని ప్రాంతాలలో జరుగుతున్నాయి. కానీ రణస్థలం మండల కేంద్రంలో ఎప్పటినుంచో ఉన్నటువంటి పాత స్తంభాలు ఎప్పటినుంచో ఉన్నటువంటి విద్యుత్ వైర్లు తుప్పు పట్టిన వాటిని మార్చటం లేదు. విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువచ్చిన వారి పట్టించుకోవటం లేదు అని పలువురు ఆవేదన చెందుతున్నారు. రణస్థలం మండల కేంద్రంలో సీతమ వలస రావాడ, రామ తీర్థం రోడ్డులో చెరుకులోడ్లు లారీలు నిత్యము రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. గతంలో వేసినటువంటి స్తంభాలు అంత పొడవుగా లేనందువలన నిత్యము విద్యుత్ వైర్లు తో ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇటీవల సీతమ్మ వాకి వెళ్లే రోడ్డులో రహదారిలో కొత్త స్తంభాలు మంజూరయ్యాయని గోతులు తీశారు తీసిన గోతులు అలాగే ఉన్నాయి. అక్కడ మంజూరైనటువంటి స్తంభాలు మాత్రం వేరే దగ్గరికి మళ్లించారు. అలాగే సినిమా హాల్ దగ్గరలో కాలువ ప్రక్కనుంచి ఉన్న విద్యుత్ వైర్లు మనిషికి అందేలా కిందకు జారిన వాటిపై ఫిర్యాదు చేసిన విద్యుత్ అధికారులు, సిబ్బంది గానీ నేటి వారికి పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యంకి నిదర్శనం. నెలువాడ గ్రామంలో రహదారి ప్రక్కన నిత్యము ప్రజలు నిలిచే చోట ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. చిన్నపిల్లలు కు కూడా చెయ్యి పైకి ఎత్తితేఅందే పరిస్థితుల్లో ఉంది. పైగా స్కూల్ బస్సులు అక్కడే ఆగటం వలన స్కూలుకి వెళ్లే పిల్లలు ఆ ట్రాన్స్ఫార్మర్ దగ్గరే వాహనాల గురించి ఎదురు చూస్తూ ఉంటారు. ఇది ప్రమాదకరమని తెలిసి పలుమార్లు గ్రామస్తులు విద్యుత్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన అధికారులు కానీ సిబ్బంది గానీ నేటి వరకు పట్టించుకోకపోవడం వీరి నిర్లక్ష్యానికి తార్కాణం. పై అధికారులు పై విషయాలపై పట్టించుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్లకు పోలింగ్ బూత్‌కు వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తాం

**రావికమతం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీలో పోలింగ్ బూత్ కు దూరంగా ఉన్న ఓటర్లకు ఎన్నికల కమిషన్ ఖర్చుతో ఓటు వేయడానికి తీసుకొస్తామని తహసిల్దార్ రమణారావు తెలిపారు. చీమలపాడు పంచాయతీ జెడ్. జోగంపేటలో బుధవారం ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈ పంచాయతీలో జెడ్. జోగంపేట , పెదగరువు, రాయపాడు తదితర గ్రామాల కి చీమలపాడు లో ఉన్న పోలింగ్ బూత్ దూరంగా ఉందని చోడవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్ని కృష్ణ గుర్తించారన్నారు. పోలింగ్ బూత్ కు వెళ్లేందుకు ఓటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా చిన్ని కృష్ణ పరిశీలించరన్నారు. పోలింగ్ నాడు ఈ గ్రామాల వాటాలను బూత్ వరకు తీసుకెళ్లేందుకు తిరిగి ఇంటికి చేర్చేందుకు అవసరమైన రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఆదేశాలు జారీ చేశారన్నారు ఈ కారణంగా ఈ గిరిజన




గ్రామాల్లో నూరు శాతం పోలింగ్ కు సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎండిఓ బానోజీరావు, సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్ వెలుగు ఏపిఎం దామోదర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు

# జగన్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

### చంద్రబాబు కుట్రల ఫలితంగా పింఛన్దారులకు తప్పని తిప్పలు
### ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలంటూ ఓటర్లకు జగన్ పిలుపు

**పూసపాటిరేగ, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** పేదలకు పెత్తందారులకు జరిగే ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓట్లు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యపడుతుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ అభ్యర్థి అయిన బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పేరాపురం, గొల్లపేట, పూసపాటి పాలెం గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనా యుడు నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం నిర్వహించా రు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన బడ్డుకొండ అప్పలనాయు డుకు అడుగడుగునా మహిళలు నీరాజనాలు పెట్టారు. మహిళలు పెద్ద ఎత్తున బడ్డుకొండకు హారతులు పట్టి విజయ తిలకాన్ని దిద్దారు. కొంతమంది వృద్ధులు ఈనెల సకాలంలో పింఛన్ రాలేదంటూ ఎమ్మెల్యే బడ్డుకొండ దృష్టికి తీసుకెళ్లగా, చంద్రబాబు నాయుడు కుట్రల ఫలితంగా పింఛన్లు రాకుండా వికలాంగులు, వృద్ధులు, మంచం పట్టిన రోగులపై పగ పట్టారని, మళ్లీ రానున్నది ముఖ్యమంత్రిగా జగన్ ప్రభుత్వాన్ని దేనిని, మరలా వాలంటీర్ల



ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్లు పంపిణీ చేసే విధంగా జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా పింఛన్దారులకు బడ్డుకొండ నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టాలంటే, ప్రతి పేదవారికి న్యాయం జరగాలంటే క్వాటర్లు ఆలోచించి ఓట్లు వేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని, జగన్ ప్రభుత్వంలోనే అది సాధ్యపడుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జే సి ఎస్ మండల కన్వీనర్ పతివాడ శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీ చంటి రాజు, స్థానిక సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి, కనిమెల్ల, పూసపాటిరేగ సర్పంచులు నడిపేన రమణ, సీతారాం,, దాడిశెట్టి త్రినాధరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు సచివాలయాల పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు

**పూసపాటిరేగ, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** వేసవితాపం తీవ్రతరం కావడంతో మండలంలో ఉన్న పలు సచివాలయాల కేంద్రాలలో చలివేంద్రాలను బుధవారం ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన పూసపాటిరేగా సచివాలయంలో సచివాలయ సిబ్బంది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఈ కేంద్రాన్ని ఎంపీడీవో రాధిక లాంఛనంగా ప్రారంభిం చారు. పేరాపురంలో సచివాలయ సిబ్బంది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా అధికమంది ఈ కార్యక్రమంలో పాల్గొని మజ్జిగ, తాగునీటిని తాగి పలువురు సచివాలయానికి వచ్చిన వారు స్వేద తీరారు. కుమిలిలో పంచాయతీ కార్యదర్శి రవి సచివాల సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా సచివాలయానికి వివిధ పనుల మీద వచ్చిన వారు తాగునీటితోపాటు మజ్జిగ వంటి వాటిని తాగి దాహార్తిని తీర్చుకున్నారు. కొప్పెర్ల సచివాలయంలో కూడా



పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి సిబ్బందితో కలిసి తాగునీరు మజ్జిగ వంటి పానీయాలను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం వివిధ పనుల మీద వచ్చిన వారికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి అన్నారు.

# మండలం లో పెన్షన్స్ పంపిణీ ప్రారంభించాము ఎంపీడీఓ రూపేష్

**లక్కవరపుకోట, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో పెన్షన్ డిస్బస్మెంట్ బుధవారం నుంచి; ప్రారంభించినట్లు లక్కవరపుకోట మండల ఎంపీడీఓ రూపేష్ తెలిపారు. పెన్షన్లు పంపిణీ కొరకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది అని ప్రతీ చోట సచివాలయం లేదా అవసరార్థం ఇతర ప్రభుత్వ బిల్డింగులు వద్ద పెన్షన్ పంపిణీ జరుగుతుంది అన్నారు. లబ్ధిదారులు సచివాలయం లేదా పెన్షన్ పంపిణీ కేంద్రం వద్దకు వచ్చి పెన్షన్ తీసుకోవలెను అని వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారు లకు, మంచాన్ని పడ్డ లబ్ధిదారులకు పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వబడుతుంది. అని 5 వ తారీకు నుండి ఇంటి వద్దకి పెన్షన్లు పంపిణీ వికలాంగులకు ఇతరులకు మొదలవుతుంది తెలిపారు ప్రతి సచివాలయంలో ఉన్న మొత్తం లబ్ధిదారుల సంఖ్య అందులో ప్రత్యేక వికలాంగులు ఇతర లబ్ధిదారుల సంఖ్య మరియు పంచాయతీలు సంఖ్య నివాసాలు సంఖ్య బట్టి యాక్షన్ ప్లాన్ తయారు



చేయడం జరిగినది. అని పెన్షన్స్ పంపిణీలో ఎటువంటి ఇబ్బంది కలగ కుండా చర్యలు తీసు కుంటున్నామన్నారు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది వున్నా తన దృష్టికి తీసుకు వస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# బైక్ అదుపుతప్పి బోల్తా యువకుడుకు గాయాలు

**రావికమతం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** బైక్ అదుపుతప్పి యువకుడుకు గాయాలయ్యాయి. మండలంలోతట్టబంద గ్రామానికి చెందిన కట్టా ప్రసాద్ 20 తన స్వగ్రామం నుంచి కింతలి వెళుతుండగా రావికమతం సమీపంలో బైకు అదుపుతప్పి బోల్తా పడింది. తీవ్ర గాయాలకు గురైన ప్రసాద్‌ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించా రు. ప్రథమ చికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించారు.



# క్షేత్రస్థాయిలో మీరే.. కీలకం
## ల్యాబ్ టెక్నీషియన్‌తో డిఎంఓ




**పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మరింత శ్రద్ధగా విధుల నిర్వహిస్తే జరాలు తీవ్రతరం కాకుండా ప్రారంభంలోనే కట్టడి చేయవచ్చు అని జిల్లా మలేరియా అధికారి టి జగన్ మోహన్ రావు అన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు పక్కాగా నిర్వహించి,నివేదికలు సకాలంలో అందజేయాలని కోరారు . జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో బుధవారం ఆయన ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ల సమావేశంలో సూచనలు చేశారు. ఆసుపత్రికి ప్రతీ రోజూ ఆరోగ్య తనిఖీల కొరకు వస్తున్న వారిలో మరియు క్షేత్ర స్థాయిలో చేపడుతున్న సర్వలెన్స్ లో జ్వర లక్షణాలున్న వారికి సేకరించిన రక్తపూతల నమూనాలను సకాలంలో పరీక్షలు జరిపి నివేదికలు వెంటనే తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఆ వివరాలు ల్యాబ్ రికార్డులో ఎప్పటికప్పుడే నమోదు చేయాలని ఆదేశించారు. మలేరియా,డెంగ్యూ నిర్ధారణ అయితే ఐహెచ్ఐపి పోర్టల్ లో ఆన్లైన్ నమోదు తప్పనిసరి అన్నారు. తద్వారా క్షేత్ర స్థాయి సిబ్బంది ఆ ప్రదేశంలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. హెల్త్ అసిస్టెంట్స్,హెల్త్ సూపర్ వైజర్స్ ల సందర్శనల వివరాలతో నెలవారీ ప్రణాళికను(టూర్ డైరీ) కార్యాలయానికి అందజేయాలన్నారు. ప్రాంతీయ,జిల్లా,కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రిలో గానీ,ప్రక్క జిల్లాలో గానీ మలేరియా,డెంగ్యూ నిర్ధారణ అయితే ఆ వివరాలు ఎంఎఫ్7 రికార్డులో నమోదు చేయాలన్నారు. ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే లో సేకరించిన రక్త పూతలను ల్యాబ్ లో సకాలంలో పరీక్షలు జరిపి నివేదికలు తెలియజేయాలన్నారు. ఆసుపత్రుల్లో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకమని,ల్యాబ్ నిర్వహణ పటిష్టంగా ఉన్నప్పుడే వ్యాదుల పట్ల ప్రజలను సకాలంలో అప్రమత్తం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ,జిల్లా విబిడి కన్సల్టెంట్ రామచంద్ర, మలేరియా సబ్ యూనిట్ అధికారులు,ఈఓ నాగేంద్ర,ఎంటిఎస్ లు,కార్యాలయ సిబ్బంది,ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాల,ప్రాంతీయ,జిల్లా,కమ్యూనిటీ ఆసుపత్రుల ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలతో పింఛన్లు పంపిణీ ప్రారంభం



**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** ప్రతి నెల మాదిరి పార్వతీపురం మన్యం జిల్లాలో గల వృద్ధాప్య వితంతు వికలాంగుల పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మధ్యాహ్నం నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి చేపట్టినట్లు జిల్లా అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం మేరకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా లబ్ధిదారులకు నేరుగా ఇంటివద్దకే సచివాలయ సిబ్బంది వెళ్లి పింఛన్ల కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారులు పింఛన్ల విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరికీ సకాలంలో పింఛన్లు మొత్తం అందుతుందని భరోసా ఇచ్చారు.

# సంక్షేమంతో పాటు క్రీడలకు వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యం

## పశ్చిమంలో ఆనంద్ కుమార్‌కి ఒక అవకాశం ఇవ్వండి



విశాఖపట్నం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా ఆయన సతీమణి మాలతి బుధవారం 91 వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జీవీఎంసీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు, వార్డ్ అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కో అబ్జర్వర్ పేడాడ రమణ కుమారితో కలిసి వార్డు పరిధి బాజీ జంక్షన్ ప్రాంతంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ కి ఒక అవకాశం ఇచ్చి పశ్చిమంలో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు . అదేవిధంగా ఆనంద్ కుమార్ ని ఎందుకు గెలిపించుకోవాలన్న విషయాన్ని ప్రజలకు వివరించారు . ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గేదెల మురళీకృష్ణ, గొర్లె అప్పల స్వామి నాయుడు, నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారంలో పిల్ల రమా కుమారి



విశాఖపట్నం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా ఆయన సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమా కుమారి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం 61వ వార్డు లో రామకృష్ణాపురంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా , వార్డ్ అధ్యక్షుడు వాసు ఆధ్వర్యంలో రమా కుమారి ప్రతి ఇంటికి వెళ్లి శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ కి ఒక అవకాశం ఇచ్చి పశ్చిమంలో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు . అదేవిధంగా ఆనంద్ కుమార్ ని ఎందుకు గెలిపించుకోవాలన్న విషయాన్ని ప్రజలకు వివరించారు . ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాడుగుల కాంగ్రెస్ అభ్యర్థిగా బొడ్డు శ్రీనివాసరావు



దేవరాపల్లి, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : మాడుగుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొడ్డు శ్రీనివాసరావును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఆయన తండ్రి బొడ్డు మోదు నాయుడు కాంగ్రెస్ లో అనేక సేవలందించారు. చీడికాడ పిఎసిఎస్ అధ్యక్షులుగా అనంతరం మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశారు. తండ్రి బాటలోనే శ్రీనివాసరావు నడుస్తున్నారు. 2018లో మాడుగుల నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులయ్యారు. 2019లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ ఇన్చార్జిగా పనిచేశారు. ప్రస్తుతం పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

### ఎమ్మెల్యే గా గెలిపిస్తే పారిశ్రామిక ప్రాంతంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం,ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్: ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్రప్రభుత్వం ముందుందని వై ఎస్ ఆర్ సి పీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ అన్నారు. ఇటీవల ఆడుదాం ఆంధ్ర పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండగ వాతావరణంలా క్రీడలు నిర్వహించ్చిందని గుర్తు చేసారు. బుధవారం పారిశ్రామిక ప్రాంతం కొత్త నక్కవానిపాలెం లోని వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రవిరాజు ఆధ్వర్యంలో బాక్సర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మరోసారి వై సిపి ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఉందని, జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. యువత ఆ దిశగా అలోచించి, వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన దిశగానే తాను కూడా నియోజకవర్గంలో యువత అభివృద్ధికి జాబ్ మేళా.. ఉచిత ఆన్లైన్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు... క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించినట్లు వివరించారు. పారిశ్రామిక ప్రాంతంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆయన హామీ ఇచ్చారు ప్రతిభ



కలిగి ఉండి రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఇబ్బందులు పడే క్రీడాకారులకు తన వంతుగా, ఏ సహాయం కావాలన్నా అందిస్తానని క్రీడాకారులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రెహమాన్మా, జీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ గారు, కార్పొరేటర్ పివి సురేష్, బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు, బాక్సింగ్ కోచ్ లు, క్రీడాకారులు ,స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొణతాలతో దాడి జయవీర్ భేటీ.



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: మాజీ మంత్రి, అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణను బుధవారం మాజీ మంత్రి, టిడిపి నాయకులు దాడి వీరభద్రరావు తనయుడు దాడి జయవీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని రింగ్ రోడ్డులో గల జనసేన పార్టీ కార్యాల యానికి విచ్చేసి అభిమానులతో కలిసి ఆయన కొణతాల రామకృష్ణను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికలపై కొణతాలతో జయవీర్ చర్చించారు. తమ సంపూర్ణ సహకారం అందిస్తామని, తమకు ఏ బాధ్యతలు అప్పగించిన ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు. సుమారు 30 నిమిషాలు పాటు భేటీ జరిగింది. జయవీర్ తోపాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగమణి ప్రజా పరిచయ కార్యక్రమం



భీమునిపట్నం, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : ఇండిపెండెంట్ అభ్యర్థి నాగోతి నాగమణి బుధవారం ప్రజా పరిచయ కార్యక్రమం లో భాగంగా భీమిలి నియోజకవర్గం అయినటువంటి కాపులఉప్పాడ, చేపలుప్పాడ మరియు టి.నగర పాలెం చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రజా పరిచయ కార్యక్రమం లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముగించారు.

## భీమిలి లో 6గురు వాలంటీర్లు రాజీనామా

భీమునిపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికలు రాష్టంలో సీఎంగా జగన్మోహనరెడ్డి ని మరియు స్థానికంగా అవంతిని ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీతో గెలిపించాలి అని భీమిలి వాలంటీర్స్ రాంభుక్త ప్రభాకర్ నాయుడు ,కొంకి వెంకటేష్ , అప్పికొండ కృష్ణ , సుంకర వెంకటరత్నం, కాసారపు ప్రసాద్, వాడుమాధుల వెంకటలక్ష్మి తమ రాజీనామాను స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సి1 గారికి అందించారు.

## యోగ ఆసనంలో మాలసాల భరత్ కుమార్

### యోగ అందరికీ అవసరం - ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: ప్రస్తుత కాలంలో యోగా అందరికీ అవసరమని అనకాపల్లి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని యోగా లైఫ్ సెంటర్లో ఆయన తోటి యోగా విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు వేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్తితుల్లో ప్రతి మనిషికి యోగ చాలా అవసరం అని తెలియజేసారు. యోగాతో చక్కని ఆరోగ్యం సాధించవచ్చు అన్నారు. నేటి యాంత్రిక జీవితంలో యోగాతో కాస్త రిలాక్సేషన్ దొరుకుతుందని అన్నారు. యోగాలైఫ్ ని ఇంతచక్కగా నిర్వహిస్తున్న బాబురావుని అభినందించారు. అనకాపల్లి ప్రజలకు సేవ చెయ్యాలని తాను రాజకీయాలు లోనికి వచ్చాను అని తెలియజేసారు. అనకాపల్లిలో సాఫ్ట్ వేర్ కంపెనీ నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించడం తన ధ్యేయం అని తెలియజేసారు. అనకాపల్లిలొ ఒక మెడికల్ కాలేజీ స్థాపించడం తన ధ్యేయం అని తెలియజేసారు. ప్రస్తుతం ఆ దిశగా అడుగులు వేస్తున్నానని తెలియజేసారు. పెద్దగా చదువుకొనివారికి ఉపాధి కల్పించడానికి ఒక ఇథనాల్ ఫ్యాక్టరీ స్థాపించడానికి ప్లాన్ చేస్తున్నాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామమూర్తి, యోగా లైఫ్ బాబురావు, కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి, ఉగ్గిన అప్పారావు, భాను, పీలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## టిడిపిలో చేరనున్న గూటూరు శ్రీనివాసరావు



పాయకరావుపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఇటీవలే వైసీపీ నుండి సస్పెండ్ అయిన సీనియర్ రాజకీయ నేత మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. 4వ తేదీ ఉదయం 9 గంటలకు పట్టణంలో ఉన్న జగతా అప్పారావు కన్వెన్షన్ హాల్ వేదికగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,పాయకరావుపేట కూటమి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత సమక్షంలో తన అనుచరల తో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర,జిల్లా స్థాయి నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారు.

# 66 వార్డులో మంత్రి అమర్‌నాథ్ ఎన్నికల ప్రచారం

### మండుటెండను సైతం లెక్కచేయకుండా అమర్‌నాథ్ వెంట నడిచిన మహిళలు

గాజువాక, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున మహిళలు అమర్నాథ వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక 66 వార్డులోని కైలాస నగర్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ ఇన్ ఇమ్రాన్ నేతృత్వంలో గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మంత్రి అమర్నాథ్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్న పిల్లలను భుజాన వేసుకొని మహిళలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం గమనార్హం. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ ప్రచారంలో మహిళలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ముందుకు సాగారు. ప్రచారంలో భాగంగా అమర్నాథ్ ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల కరపత్రం అందజేసి తనకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. అలాగే చిరు దుకాణాలలోని వ్యాపారులను, కూరగాయలు అమ్మేవారిని అమర్నాథ్ సాదరంగా పలకరించి తనకు ఓటు వేయాలని కోరారు. తామంతా జగన్ అభిమానమని, మీకే ఓటు వేస్తామంటూ అమర్నాథ్కు వారు భరోసా ఇచ్చారు. అలాగే ముస్లిం సోదరులు అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు, అలాగే గాజువాక మార్కెట్లోని ఆటో డ్రైవర్లు కూడా మంత్రి అమర్నాథ్ను సత్కరించారు. తామంతా వైసిపి విజయానికి సహకరిస్తామని చెప్పారు.ా=ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేదలకు అండగా నిలిచి, సంక్షేమ పథకాలను నిరంతరం అందజేస్తున్నారని చెప్పారు. పేదలకు మంచి జరగాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావాలని అందుకు ప్రతి



ఒక్కరు వైసీపీకే ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేయడానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబు అబద్ధాలను నమ్మదని, ఆయన అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందవు అని అమర్నాథ్ చెప్పారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు,రెడ్డి జగన్నాథం, షౌకత్ అలి,పెదిరెడ్ల ఈశ్వర్ రావు, పురుకుటి అప్పారావు,ఉమ, కాజీ అలిజన్ హజరత్,సర్కార్ భాయ్ , ఖలీల్ రెహ్మాన్,బాషా, షఫీ,రబ్బాని, ఖలీల్,రఫీ,మొల్లి చిన్న,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఎన్నికల హడావిడితో మొక్కజొన్న కొనుగోలు

## కేంద్రాలను మరిచిన అధికారులు,పాలకులు

### దళారుల చేతిలో నష్టపోతున్న రైతులు.



పద్మనాభం,ఏప్రిల్3, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల హడావిడితో అధికారులు, పాలకులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మరిచారు. దీంతో మొక్కజొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే రబీసీజనులో పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో సుమారు వెయ్యి ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంటను సాగుచేసినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. ప్రస్తుతం ఈ మొక్కజొన్న పంట పంట దశకు చేరుకుంది.దీంతో రైతులు ఈపంటను తీయడంలో గత వారంరోజుల నుండి నిమగ్నమై ఉన్నారు. మండే ఎండలను లెక్కచేయకుండా రైతులు ఇంటిల్లిపాది పంట పొలాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తున్నారు. ఇంత కష్టపడించిన మొక్కజొన్న పంటకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. అయితే ఎన్నికల ప్రచారంలో తమ డబ్బా మోగించడం తప్ప తమ బాధలను పట్టించుకోలేదని రైతులు పాలకులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారులు,పాలకులు నిర్లక్ష్య దోరిణి వల్ల రైతులు దళారుల చేతిలో తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఎందుకు తమను పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పందించి పద్మనాభం మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు

# వైసీపీ విజయాన్ని చంద్రబాబు కుట్రలు ఆపలేవు



- రాజీనామా చేసిన వాలంటీర్లు
18 మంది వాలంటీర్లు రాజీనామా
మరికొందరు రాజీనామాలకు సిద్ధం
స్వచ్ఛందంగా మలసాల భరత్
విజయానికి కృషి
చంద్రబాబు కుట్రలకు వాలంటీర్ల నిరసన

అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: వైసీపీ విజయాన్ని ఎవరు ఆపలేరని అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు వాలంటీర్లు అన్నారు. బుధవారం వారి వారి వాలంటీర్ పోస్టులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో రాజీనామా చేసిన 18 మంది వాలంటీర్లు స్థానిక మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కుట్రలకు నిరసనగా వాలంటీర్ విధులకు రాజీనామా చేస్తూ వైసీపీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ గెలుపు కోసం పనిచేస్తామని అన్నారు. ఇదే క్రమంలో మరికొందరు వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లతో పార్టీ కార్యాలయంలో వైసిపి అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ మరోసారి రాబోయేది జగన్ ప్రభుత్వం అని వాలంటీర్లకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జగనన్న ప్రజలకు మేలు చేసేవాడేనని అన్నారు. ప్రజలకు కీడు చేసే చంద్రబాబు కుట్రలకు భయపడేందుకు వాలంటీర్ వ్యవస్థ చిన్నపాటి సైన్యం కాదన్నారు. స్వచ్ఛందంగా మలసాల భరత్ విజయానికి కృషి చేస్తామని చెప్పడంతో భరత్ ఉద్వేగానికి గురయ్యారు. మీకు ఎటువంటి కష్టమొచ్చిన పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

### మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి

## అమలులో ఉన్నందున తీర్మానాలు, సమీక్షలు వాయిదా




భీమునిపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :మండల ప్రజా పరిషత్ , భీమునిపట్నం సాధారణ సర్వ సభ్య సమావేశం బుధవారం ఉదయం 10:30 గం.లకు మండల ప్రజా పరిషద్, భీమునిపట్నం సమావేశమందిరంలో జరిగినది. సమావేశమునకు హాజరైన గౌరవ సభ్యులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి సమీక్షలు మరియు తీర్మానములు చేపట్టుటకు ఎన్నికల నిబంధనల ప్రకారము వీలు కానందున ప్రస్తుత వేసవిలో త్రాగునీటి ఎద్దడి దృష్ట్యా సంబంధిత అధికారులకు నీటి ఎద్దడి నివారణకు తగు సూచనలు చేసియున్నారు మరియు విద్యుత్తు విభాగానికి కూడా సూచనలు చేసి సమావేశమును ముగించారు.

## విశాఖ పశ్చిమంలో జోరుగా ఇంటింటా ప్రచారం...



మద్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి మరియు పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి, జీ.వీ.ఎం.సీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు తో కలిసి 91వ వార్డు పరిధి బాజీ జంక్షన్ లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, పార్టీ మండల అధ్యక్షులు గేదెల మురళీకృష్ణ, రాష్ట్ర, పార్లమెంట్ సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషన్ నిబంధనలను ఉల్లంఘించిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ నిబంధనలను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఉల్లంఘించారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 22వ వార్డులో మంగళవారం సాయంత్రం నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ వైసిపి నాయకుని ఇంటిలో వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి అడ్డంగా దొరికిపోయారన్నారు. సమావేశం విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ ఇంటి వద్దకు చేరుకొని, వాలంటీర్లతో సమావేశం నిర్వహించడం సరికాదని, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు అక్కడికి చేరుకునే లోపే ఎమ్మెల్యే గణేష్, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అక్కడనుండి జారుకున్నారన్నారు. తప్పు చేసింది వాలంటీర్లు కాదని, ఎమ్మెల్యే వల్ల వారి భవిష్యత్తు నాశనమైందన్నారు. 15 మంది వాలంటీర్లపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకున్నారని, ఆ భవనం యజమానిపై కూడా కేసు నమోదు చేశారన్నారు. త్వరలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. వాలంటీర్లు అధికార పార్టీ ప్రలోభాలకు లొంగి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై చర్య తీసుకోవాలని విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు పెద్దిరెడ్ల చింటూ తదితరులు పాల్గొన్నారు

# కొణతాలతో దాడి జయవీర్ భేటీ



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: మాజీ మంత్రి, అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణను బుధవారం మాజీ మంత్రి, టిడిపి నాయకులు దాడి వీరభద్రరావు తనయుడు దాడి జయవీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని రింగ్ రోడ్డులో గల జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి అభిమానులతో కలిసి ఆయన కొణతాల రామకృష్ణను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికలపై కొణతాలతో జయవీర్ చర్చించారు. తమ సంపూర్ణ సహకారం అందిసామని, తమకు ఏ బాధ్యతలు అప్పగించిన ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు. సుమారు 30 నిమిషాలు పాటు భేటీ జరిగింది. జయవీర్ తోపాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

# ఉమ్మడి అభ్యర్థి బగ్గు ఇంటింటాప్రచారం

**నరసన్నపేట, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది, పోతయ్య వలస గ్రామం లో బుధవారం ఉదయం బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ గత నాలుగున్నర ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టలేదని, అన్ని వర్గాలను మోసం చేస్తూ పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటర్లు గుణపాఠం చెప్పాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించడం అవి ప్రజలందరికీ ఉపయోగపడతాయని వివరిస్తూ సంపద సృష్టితో వీటిని అమలు చేయడానికి చంద్రబాబు కార్యాచరణ సిద్ధం చేశారని, యువత అభివృద్ధికి ఉపాధి కల్పనకు చంద్రబాబు విజన్ తో కృషి చేస్తారని, చంద్రబాబు గత పాలన దానికి తార్కాణమని నిరుద్యోగిత రూపుమాపడానికి



అనేక ప్రణాళికల రూపొందించి, పారిశ్రామిక అభివృద్ధికి, ఐటి అభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తారని మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుందని ఇంటింటా వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాన్స్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి ధర్మాన



**శ్రీకాకుళం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** ఆదిత్య నగర్ కాలనీ లో మెహర్ నృత్య కళానికేతన్ డాన్స్ స్కూల్ ను రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం ఉదయం ప్రారంభించారు. మాస్టర్ డి.మెహర్ ప్రభాకర్ ను అభినందించారు. కళాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎన్నడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.నృత్య శిక్షణతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని, రానున్న వేసవి సెలవులలో సమయాన్ని వృథా చేసుకోక, భారతీయ నృత్య కళల సాధనకు విద్యార్థినీ విద్యార్థులు ప్రాధాన్యం ఇస్తే ఇటువంటి నృత్య కళా కేంద్రాలు మరింతగా నిలదొక్కుకుంటాయని, మన సంప్రదాయ విలువలను చాటిచెప్పే ఇటువంటి వర్ధమాన కళాకారులను మరోసారి అభినందిస్తున్నానని అన్నారు.

## ఉమ్మడి అభ్యర్థి శిరీష గెలుపుకి ఇంటింట ప్రచారం



**పలాస, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం సరియాపల్లి గ్రామ పంచాయతీ లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషమ్మను ఎమ్మెల్యేగా గెలిపించాలని, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు ఎంపీగా గెలిపించి తద్వారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న,యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మండల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆ గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలు ఇవ్వడం చంద్రబాబుకు అలవాటే



**మెలియాపుట్టి, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని ప్రజలెవరూ టీడీపీ అబద్ధపు హామీలు నమ్మరాదని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆమె బుధవారం మెలియాపుట్టి మండలంలోని సరసిడిపాలెం, సిడిపాలెం,మారేడుకోట, కొత్త మారడికోట తదితర గ్రామాలలో పర్యటించి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన వివరించారు. పేదలకు మంచి జరగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలకు మేలు చేసిన జగనన్నకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎన్‌డిఏ తప్పుడు వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఆమెతోపాటు ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ జడ్పిటిసి గోద అంజయ్య మండల కన్వీనర్ పల్లి యోగి, అనపాన రాజశేఖర్ రెడ్డి, పోలాకి జై ముని రావు, టీ ప్రసాదరావు, భాస్కర్ దాస్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరం

**- జేసిఐ శ్రీకాకుళం మెయిన్ అవగాహన కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్.ఐ మొజ్జాడ ప్రవల్లిక**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరమని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని వన్ టౌన్ ఎస్.ఐ మొజ్జాడ ప్రవల్లిక బుధవారం అన్నారు. స్థానిక ఎల్.ఐసి కార్యాలయం ప్రక్కన గల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం ఎస్. ఐ మొజ్జాడ ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే లైంగిక వేధింపులపై అవగాహన వుండాలని, వాటిని ఎదుర్కొంటే, వెంటనే తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. చాలా మంది విద్యార్థులు సిగ్గుపడి, సరైన అవగాహన లేక, ఎవరితోనూ చెప్పుకోలేక సమస్యలను పెద్దవి చేసుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. భారతదేశంలో 2013 లో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి ఒక చట్టం రూపొందించబడిందని, పోక్సో (లైంగిక వేధింపుల చట్టం ), ఈ చట్టం కింద మహిళలు ఎలాంటి లైంగిక వేధింపులనైనా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇప్పటివరకు ఎన్నో అవగాహన కార్యక్రమాలను సంఘ సేవకులు ఉర్లం. శివతేజ ద్వారా చేశామని, ప్రజలలో చైతన్యం తేవటానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లా ఎస్పీ సూచనలమేరకు చాలా అవగాహన కార్యక్రమాలు చేసామని గుర్తుచేశారు. డా. జామి భీమ శంకర్, జెసి




శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ఇప్పటికి కూడా చాలా మంది మహిళకు ఇలాంటి చట్టాలపై అవగాహన ఉండటం లేదని, ఇలాంటి అవగాహనా కార్యక్రమాన్ని జెసిఐ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందదాయకమన్నారు . కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ మాట్లాడుతూ ప్రపంచం అభివృద్ధిలో ముందుకూ పోతున్న సరే మహిళలకు ఇలాంటి వేధింపులకు గురవుతున్నారన్నారని, కాబట్టి విద్యార్థులందరూ ఇలాంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, సెక్రటరి జెసి జె. హరీష్, ట్రెజరర్ జెసి బి. మధు, వైస్ ప్రెసిడెంట్ లు జేసీ, డా. టి. మణికంఠ, ఆర్ శ్రీనివాస్, ఉర్లం. శివతేజ, డైరెక్టర్ లు పి.సాయి, కిరణ్, మనీష్, శాంతి, జిల్ సాయి, ప్రభాస్ సూర్య, జెసి సభ్యులు కిల్లి.శేఖర్, హేమంత్, సవర రాజు, పొసక్ కుమార్, ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమాశంకర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఆర్ఓలు, ఎఆర్ఓలు, సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

**- సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి**
**- ఎటువంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టండి**
**- జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సమూన్**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** ఆర్ఓలు, ఎఆర్ఓలు, సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం, సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోని, ఎటువంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. బుధవారం ఉదయం డా. బి ఆర్. అంబేద్కర్ కళావేదికలో ఆర్ఓలు, ఎఆర్ఓలు, సెక్టోరియల్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ సంయుక్తంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ గతంలో ఎన్నికలు విధులు నిర్వహించిన అనుభవం ఉన్నవారే అన్నారు. అయితే ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం మనకి తెలిసిన అంశాలను మరొక్కసారి నెమరు వేసుకోవడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుండి ఎన్నికల సామాగ్రి తీసుకోవడం, హోమ్ ఓటింగ్, ఈవిఎంల పనితీరు తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మనం చేసే పనిపై నమ్మకం




కలిగినరోజు మనం శతశాతం విజయం సాధించగలమన్నారు. అలాగే బ్యాలెట్ యూనిట్, ఇవిఎం, వివిపేట్ పనితీరు పేపర్ లోడింగ్, బ్యాటరీ ఇన్సట్ తదితర అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. శిక్షణా తరగతుల్లో డ్వామా పి.డి చిట్టి రాజు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, శ్రీకాకుళం,పలాస ఆర్డిఓలు ఆర్ఓలు సి హెచ్ రంగయ్య, భరత్ కుమార్ నాయక్, ఆర్ఓలు,ఎ.ఆర్.ఓలు, నోడల్ ఆఫీసర్స్, సెక్టోరియల్ అధికారులు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీస్ పి మెప్మా పి.డి కిరణ్ కుమార్, బాలాజీ నాయక్, కె శేషగిరి, ఎన్నికల ఉప తహసీల్దార్లు తదితరులు హాజరైయారు.

# తెదేపాలోకి పలు కుటుంబాలు చేరిక

**- నర్సిపురంలో 100, పదో వార్డులో 20 కుటుంబాలు**

**- బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై నమ్మకంతో**

**- తెదేపా అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర**



**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి పక్షానికి ప్రజల నుండి మద్దతు వెల్లువెత్తుతుంది. గత 20 రోజులుగా పార్వతిపురం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో అధిక సంఖ్య కుటుంబాలు కొన్నిచోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా తటస్థంగా ఉన్న కొన్ని కుటుంబాలు స్వచ్ఛందంగా తెలుగుదేశంలోకి రావడం ఆ పార్టీలో జోష్ను నింపుతుందని చెప్పక తప్పదు. మొన్నటికి మొన్న సీతానగరం బలిజిపేట మండలాలకు చెందిన కొన్ని గ్రామాల నుండి తెదేపా కూటమి పార్టీ పట్ల ఆకర్షితులై రాష్ట్ర భవిష్యత్తు కోసం పార్టీ తీర్థం పుచ్చుకొని చేరిన విషయం తెలిసిందే. అలాగే మిత్తి వలస గ్రామం నుండి 100 కుటుంబాలు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర సమక్షంలో మంగళవారం పార్టీలో చేరగా బుధవారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన మరో వంద కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి అదే రోజున పట్టణంలోని పదవవార్డుకి చెందిన 20 కుటుంబాల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బోనుల విజయ్ చంద్రకు సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం కండువాను కప్పుకోవడంతో పార్టీ వర్గాల్లో జోష్ కనిపిస్తుంది. ముఖ్యంగా అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు కూటమి అభ్యర్థి తీరుతన్నులతో వలస బాట పడుతున్నట్లు చర్చ సాగుతుంది. ఏది ఏమైనా ఎన్నికల సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. దీని ప్రభావం ఎన్నికలపై ఏ మేరకు పడుతుందో వేచి చూడాల్సిందే.

# ప్రచారంలో దూసుకుపోతున్న రాజన్న దొర

**- గ్రూపులాటలు, అసంతృప్తులతో సతమతమవుతున్న తెదేపా**

**- ఇదీ సాలూరు నియోజకవర్గ తీరు**



**సాలూరు, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** ఎన్నికలవేళ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సాధించాలన్న దృఢ సంకల్పంతో అన్ని తానై ప్రచారహోరును నియోజకవర్గ నలుమూలల పెంచుతూ ప్రజల్లోకి చొచ్చుకు పోతుంటే మరోవైపు విపక్ష కూటమికి చెందిన తెదేపా అభ్యర్థిని గుమ్మడి సంధ్యారాణి ఆది నుండి సొంత పార్టీలో గ్రూపులాటలు, అసంతృప్తుల బుజ్జగింపులు ఇవి చాలలేదన్నట్లు కూటమి భాగస్వామి పార్టీ జనసేనకు శంఖారావ సభలో జరిగిన అవమానానికి నొచ్చుకున్న జనసైనికులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారానికి కలసి రాకపోవడంతో ఇంకా ఆయా వర్గాలను బుజ్జగిస్తూ సయోధ్యకు దూర్చుకునే పనిలో ఎక్కువ సమయం కేటాయిస్తుండడంతో ప్రచారంలో ఆశించదగ్గ జోరును చూపించలేక పోతున్నారని సర్వత్ర రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఎన్నికలకు మరో 40 రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఇప్పటికైనా అందర్నీ ఒప్పించి మెప్పించి సమన్వయం చేసుకొని ముందుకు సాగకపోతే తెదేపా అభ్యర్థి నష్టపోయే పరిస్థితి లేకపోలేదని అంచనా వేస్తున్నారు. అసలే ప్రత్యర్థి రెండు దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా ఉండి అవినీతి మకిలి అంటని నిరాడంబర నేతగా ప్రజల్లో గుర్తింపు పొంది ప్రధాన నేత బరిలో ఉండటం ఏ నియోజకవర్గంలో లేని విధంగా సాలూరు నందు ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీచకపోవడం, ప్రభుత్వం ద్వారా అమలైన సంక్షేమ పథకాలు మారుమూల నిరుపేద కుటుంబాల గడపలకు అంది మన్నన పొందటం దాటుకుని గుమ్మడి సంధ్యారాణి ఈసారి నెగుకు రావాలంటే ఇంకా ఎంతో శ్రమించాల్సి ఉందని లేనిపక్షంలో గెలుపు అంత సులువు కాదని రాజకీయ వర్గాల అంచనా. మరి పోలింగ్ నాటికి ప్రజల మద్దతు ఏ పక్షం వహించి ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

# కూటమి నాయకులు నా విజయానికి కృషి చేయండి

**అరుకు ఎంపీ అభ్యర్థి గీత**



**సాలూరు, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** జనసేన బిజెపి తెలుగుదేశం మిత్రపక్షాల కూటమి నాయకులు కార్యకర్తలు నా విజయానికి కృషి చేయాలని అరుకు పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత తెలిపారు మంగళవారం సాయంత్రం టిడిపి సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జీ సంధ్యారాణి అధ్యక్షతన మామిడిపల్లి గ్రామము సమీపాన తోటలో సాలూరు మండల కూటమి నాయకులతో అత్యవసర సమావేశము ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి మూడు రాజకీయ పార్టీలు మిత్రపక్షముగా రానున్న అసెంబ్లీ పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్నామని బిజెపి అభ్యర్థిగా అరుకు ఎంపీగా పోటీలో ఉన్నానని తెలిపారు గతంలో అరుకు పార్లమెంటు ఎంపీగా విజయం సాధించాలని ఐదేళ్ల పరిపాలనలో ఏడు నియోజకవర్గాలకి అభివృద్ధి నిధులు మంజూరు చేశానని అన్నారు మరోసారి అవకాశం ఇస్తే అరుకు పార్లమెంట్ పరిధిలో గిరిజన అరిజన బీసీలు మైనార్టీలు కులాలు వారికి సంక్షేమ పథకాలు ప్రభుత్వ పరంగా అందజేస్తామని అన్నారు తాగునీరు సాగునీరు విద్యుత్తు రహదారులు ఎక్కువ నిధులు మంజూరు చేసి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు నా విజయానికి మిత్రపక్ష కూటమి నాయకులు కార్యకర్తలు సైనికల్లా పనిచేసే విజయానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి టిడిపి సాలూరు మండల నాయకులు ఏ పరమేష్ యుగంధర్ శ్యాము సాలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు నిమాది తిరుపతిరావు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బంజిదేవు జనసేన నాయకులు శివ గొర్ల జగదీశ్వర్ రావు బిజెపి నాయకులు జి అప్పలనాయుడు ఆర్ లక్ష్మణరావు కార్యకర్తలు ఉద్దేశిస్తూ ప్రసంగించారు.

**17వ సూర్య**

**పార్వతీపురం**

# పల్లెల్లో ఎక్కడ చూసినా పింఛన్లు గోల

**- పేదల పాలిట చంద్రబాబు సైంధవుడు**

**- ఓపిక పట్టండి.. వైసీపీని గెలిపించండి**

**- పాంచాలి గ్రామంలో రాజన్న దొర ప్రచారం**



**పాచిపెంట, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** పల్లెల్లో ప్రచారానికి వెళ్తున్న వైసీపీ నాయకులకు ఎక్కడికి వెళ్లినా ఎక్కడ చూసినా పింఛన్లు గోల తప్ప మరో సమస్య కనబడటం లేదు. ఏ వీధి వెళ్లినా, ఏ గడపకు వెళ్లినా అయ్యా.. మా కు పెన్షన్ రాలేదు. మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అనే గోల తప్ప మరో సమస్య వైసిపి నాయకులకు వినిపించడం లేదు. ఇది ప్రత్యక్షంగా వైసిపి ప్రచారంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొరకు ఎదురైన చేదు అనుభవం. ఏ వీధి గడపకు వెళ్లినా అయ్యా ఇంకా పెన్షన్ అందలేదు, ఇంతకుముందు ఒకటో తేదీకి వలంటీర్లు తెచ్చి ఇచ్చేవారని నేడు మూడవ తేదీ వచ్చినప్పటికీ మాకు పెన్షన్ అందడం లేదని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డిప్యూటీ సీఎం రాజన్న ముందు ఆవేదన వినిపించారు. పింఛను దారులు గురుకు గంగమ్మ, జి సన్యాసమ్మల్లు తో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ కలసి చేసిన కుట్ర కు మీరంతా బలయ్యారని వాలంటీర్లు వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడంతో, హైకోర్టులో పిటిషన్ వేయడంతో వలంటీర్లను తప్పించారని అందుకే మీకు పెన్షన్లు అందడం లేదని వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎం గా చేసి మరలా నన్ను గెలిపిస్తే మనమంతా ఒక్కటై ఏ సమస్యలు రాకుండా లేకుండా అంతా కలిసిమెలిసి ఉంటామని మరల వైసీపీని గెలిపించాలని ఆయన కోరారు. మీకు ఇంతగా ఏడిపిస్తున్న,ఇబ్బందులుకు గురిచేస్తున్న కూటమి నాయకులకు బుద్ధి చెప్పాలంటే,, ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఆయన వారిని కోరారు. వచ్చే ఎన్నికల్లో వారికి ఓట్లు వేయకండి అని హితవు పలికారు. మరలా మీకే ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారు. కొంతమంది మహిళలు ఇల్లులు కావాలని అడగగా మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు కూడా ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. మీలాంటి నీతి నిజాయితీ గల మంచి వ్యక్తి ప్రజా ప్రతినిధిగా ఉండాలని మీకు మా సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని పాంచాలి గ్రామానికి చెందిన పలువురు సీనియర్ సిటిజన్స్ అభయమిచ్చారు. వారు గౌరవించిన విధానానికి రాజన్న దొర సంతృప్తివ్యక్తం చేశారు.ఆయనతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని మరువ వద్దని, మీ పొట్ట కొట్టిన తెలుగుదేశం జనసేన నాయకులను చిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా పాంచాలి ప్రజలను ఆయన కోరారు. ఈ సందర్భంగా పాంచాలి గ్రామ పెద్ద మాజీ పెద్ద గడ్డ నీటి పారుదల సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు కలువులపల్లి రామన్న దొర ను డిప్యూటీ సీఎం రాజన్న దొర, స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ నారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డోలా బాబ్జి, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల నాయుడులు వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకుడిగా పని చేసే వారిని మరల వైసీపీలోకి రావడంతో పాంచాలి లో వైసీపీ పార్టీ బలంగా మారిందని పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నాడు ఆయన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. మండుటెండను లెక్కచేయకుండా ఆయన తన నాయకులు, కార్యకర్తలతో ప్రచారం కొనసాగించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి పెద్ది బాబు, మాజీ ఉపసర్పంచ్ నారాయణరావు, కలువలపల్లి అప్పన్న బాబు,మాజీ వైస్ ఎంపీపీ గండిపల్లి రాము, మాజీ ఉపసర్పంచ్ కొల్లి కొత్తయ్య, స్థానిక నాయకులు, ప్రజలు, కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

# అసంతృప్తి వైసిపి నాయకులను కదుస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్



పరవాడ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:గత కొంతకాలంగా వైసీపీ నాయకులతో దూరంగా ఉంటూ అసలు ఉన్న నాయకులను పెందుర్తి వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అదీప్ కలిసి వారిని తనకు మద్దతు తెలపాలని కోరుతున్నారు .వీటిలో భాగంగా బుధవారం పరవాడ మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు ఇంటికి స్థానిక వైసీపీ నాయకులతో వెళ్లి చుక్కాకు వైసీపీ అధికారంలోకి వస్తే మంచి గుర్తింపు ఇస్తామని అంటూ తనకు ఈసారి కూడా మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు ఎమ్మెల్యే అదీప్ రాజ్ ను ఘనంగా సన్మానించి తన మద్దతు అదీప్ కే ఉంటుందని అంటూ స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైకాపా నాయుకులు భగావన్ జయరాం,పయిల శ్రీనివాసరావు,కోటన రాము,కోన రామరావు,వెన్నల సన్యాసిరావు,గొర్లి గోపి,పోతల అప్పలనాయుడు,పరవాడ జగదీశ్వరావు,రెడ్డి సింహాచలం,గండి లోకేష్,గండి సత్యనారాయణ,పయిల అప్పల నాయుడు,బురద రాజు మరియు పరవాడ మండల వైకాపా నాయుకులు తదితరులు పాల్గొన్నారు

## అవంతికి ,ఝాన్సీకి ఘనస్వాగతం పలికిన
# సౌంధ్యం గండిగుండం ప్రజలు



ఆనందపురం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :ఆనందపురం మండలం సోంత్యం పంచాయతీలో మరియు గండిగుండం పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా 10వ రోజు వైసిపి ఎంపీ అభ్యర్థి బొచ్చ ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలు కష్టాలు తెలుసుకుంటూ రానున్న ఎన్నికలలో తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు , టిడిపి అభ్యర్థి గెలిస్తే దాచుకో పంచుకో తినుకో అని పెత్తందారులంతా ఒకటవతారని గంటా శ్రీనివాసరావుని ఉద్దేశించి అన్నారు గంటకు భీమిలిలో స్థానం లేదని గంటను ఓడించేందుకు భీమిలి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అభివృద్ధిని చూసి ఓటువేయాలని తెలిపారు ఝాన్సీ మాట్లాడుతూ, విశాఖపట్నం ప్రజలు తన వెంటే ఉన్నారని విశాఖ అభివృద్ధికి కృషి చేస్తానని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాటర్ లకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్లు జడ్పిటిసిలు ఎంపీటీసీలు కన్వీనర్లు గృహసారథలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎంపి అభ్యర్థి సీఎమ్ రమేష్ ప్రచార రథాలు ప్రారంభం



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఉమ్మడి పార్టీల పార్లమెంటు అభ్యర్థి సీఎమ్ రమేష్, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ సంయుక్తంగా ప్రచార వాహనాలను బుధవారం సాయంత్రం జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికల ముందస్తు ప్రక్రియ

## -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్3, మేజర్ న్యూస్:ఓట్ల నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులతో సహా ఎన్నికల ముందస్తు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా పూర్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే వారం ఎన్నికల సిబ్బంది మొదటి రాండమైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. వేయి ఓటర్ల లోపు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పి.ఓ, 4 ఓపిఓలు, వేయికి మించితే పి.ఓ., 5గురు ఒపిఓలు వుంటారని చెప్పారు. జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపుకు ప్రతి కేంద్రంలో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు సంబంధించిన 6 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, పార్లమెంటుకు సంబంధించిన 7 (పెందుర్తితో కలిపి) నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అనకాపల్లిలోనే జరుగుతుందని వివరించారు. సి-విజిల్, ఆర్వోలకు వచ్చిన ఫిర్యాదులు, దినపత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలకు సంబంధించి ఫిర్యాదులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపడుతున్నామన్నారు.



ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ననుసరించి జిల్లాలో పించన్ల పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), ఐ.ఆర్.గంగాధర్ (కాంగ్రెస్), రుత్తల శంకరరావు (సిపియం), కొణతాల హరనాథబాబు (ఆమ్ఆద్మీ), పి.నాగేశ్వరరావు(బిజెపి), కమాండ్ కంట్రోల్ రూమ్ ఇన్చార్జి పి.ప్రసాదు, ఆడిట్ఆఫీసర్ గోవిందరాజులు, పశుసంవర్ధకశాఖ ఎడి ప్రసాదరావు, పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎన్.కుమార్, ఎన్నికలవిభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డిటి రవికుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైవాడ జలాశయానికి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలి



దేవరాపల్లి, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకంలో రైవాడ జలాశయంకు ఇరువైపులు ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న డిమాండ్ చేశారు.చెట్లు,పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్న రైవాడ ప్రాజెక్టును ఉపాధి హామీ పథకంలో జంగిల్ క్లియరెన్స్ చేయించి ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. వేలాది ఎకారాలకు సాగునీరు, లక్షలాది మందికి త్రాగు నీటిని అందిస్తున్న రైవాడ ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యనికి గురైయిందని వెంకన్న ఆరోపించారు.గట్టుపై పెద్ద పెద్ద చెట్లు తుప్పలతో నిండిపోయి ఉందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రాజెక్టులు కోరకు ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయ లేదని,తెలిపారు ప్రాజెక్టు చుట్టు చెట్లు పెరిగి పోవడంతో వేళ్ళు భూమిలోకి వెళ్ళి గట్టు గుళ్ళ బారి ప్రాజెక్టుకు ప్రమాదం ఎర్పడు తుందని తెలిపారు మండలం లోని పది పంచాయతీ లను ఎంపిక చేసి ఉపాధి హామీ కూలీలు చేత జంగిల్ క్లేరెన్సె చేయిస్తే వేలాది మంది కూలిలకు పని కల్పించడంతో పాటు ప్రాజెక్టును అబివృద్ధి చేయ వచ్చునని తెలిపారు దీనికి ముందుగా ఉపాధి హమి సిబ్బంది వెంటనే ఇష్టమేషన్ వేసి జిల్లా కలెక్టర్ స్పెషల్ పర్మిషన్ తీసుకోవాలని దీనికి అనుగుణంగా ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలని కోరారు

## విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యం.



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి ప్రతిభ ఉన్నప్పటికీ ఐఐటి, నీట్, ఎంసెట్ వంటి కోర్సులలో నగర ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడలేకపోతున్నారని, పలువురు విద్యావేత్తల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్తమ విద్యాబోధన అందించాలనే ధ్యేయంతో అనకాపల్లిలో రిప్లకాన్ విద్యాసంస్థను ప్రారంభించామని సంస్థ డైరెక్టర్లు దొడ్డి శివ నాయుడు, డి పి ఎన్ రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని రెప్లికాన్ విద్యాసంస్థలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విద్యార్థులు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారు ఉన్నత విద్యా సంస్థలలో ఎంపిక అయ్యేలా కృషి చేసే సంస్థను అనకాపల్లిలో నెలకొల్పాలన్న అవసరాన్ని గుర్తించి సంస్థ ఏర్పాటు చేశామన్నారు. వత్తిడిలేని విద్యాభ్యాసాన్ని అనుసరిస్తున్నామని, ఆధునిక విద్యవిద్యాబోధన అవలంబిస్తున్నామన్నారు. లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్నామని అన్నారు. తమ సంస్థ ప్రారంభంతో తొలి సంవత్సరంలోనే మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో మరిన్ని కోర్సులు ప్రారంభిస్తున్నామని ఉత్తమ విద్యా సంస్థగా గుర్తింపు తెచ్చుకునేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్ లు ఎస్ రాంబాబు, కాళ్ళ పవన్ సుబ్రహ్మణ్యం, ఎం కృష్ణారావు, అనూష ,వర్షిత తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ఫిర్యాదులకు గ్రీవెన్స్ కేంద్రం ఏర్పాటు

### -కమాండ్ కంట్రోల్ కేంద్రం నోడల్ అధికారి పి.ప్రసాదు

అనకాపల్లి ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల గ్రీవెన్స్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమాండ్ కంట్రోల్ కేంద్రం నోడల్ అధికారి, మత్స్యశాఖ డి.డి పి.ప్రసాదు ఒక ప్రకటనలో తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1950, ల్యాండ్ లైన్ ఫోన్ నం. 08924-226599, లకు ఫోన్ చేసి ఎన్నికలకు సంబంధించి ఏ గ్రీవెన్స్ నైనా తెలియజేయవచ్చన్నారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి గ్రీవెన్స్ తెలియజేయడానికి 24 గంటలు అందుబాటులో వుంటుందని తెలియజేశారు.

# ప్రతిపక్షం కుట్ర కారణంగానే ఫించన్లు పంపిణీలో జాప్యం

### సేవ చేస్తున్న వాలంటీర్లపై ఎందుకంత పగా
### ప్రతిపక్షాలకు ఓట్లతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం
### - ఎమ్మెల్యే అభ్యర్థి భరత్



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్ష నాయకులకు ఎందుకు అంత పగా అని, ప్రతిపక్షం కుట్ర కారణంగానే నేడు ఫించన్లు పంపిణీలో జాప్యం జరిగిందని అనకాపల్లి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యా బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అవ్వా తాతలు పించన్ కష్టాలను చూసిన జగనన్న వాలంటీర్ వ్యవస్థతో ఇంటివద్దకే పెన్షన్ నేరుగా అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని, ప్రతి నెల ఒకటో తేదీ వేకువ జామునే ఇంటి గేటు వద్ద వాలంటీర్ వచ్చి పెన్షన్ ఇచ్చేవారని అన్నారు. వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు ఎటువంటి కష్టం లేకుండా పెన్షన్లు ఇవ్వడాన్ని ప్రతిపక్షం జీర్ణించుకోలేక, ప్రజా సంక్షేమం, అభివృద్ధి అడ్డుకోవాలనే లక్ష్యంతో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసిన కారణంగా వాలంటీర్లు పంపిణీ చేయకూడదని అదేశించిందని అన్నారు. ప్రతిపక్షాల కుట్ర వలన ఎంతో మంది వృద్ధులు, వికలాంగులు సచివాలయం వద్ద తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రజలు కూడా గమనిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సుమారు 250 మంది వాలంటీర్లు తమ సేవలకు రాజీనామా చేసి జగనన్న గెలుపు కోసం పనిచేస్తామని జెప్పడం శుభ పరిణామం అని వారందరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు భీశెట్టి వెంకట సత్యవతి, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఏపీ వాటర్ వేస్ అదారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపిలు గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మి గున్నయనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, డాక్టర్ యశ్వంత్, జాజుల రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య సౌధానికి పునాది ఓటు

### జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత

పాడేరు,ఏప్రిల్ 3,మేజర్ న్యూస్ :మెరుగైన సమాజం, ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు ఓటే పునాదని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని పటిష్టమైన ప్రజా స్వామ్యానికి పునాది వేయాలని పేర్కొన్నారు. స్థానిక ఎపి గురుకులం కళాశాలలో బుధవారం నిర్వహించిన క్రమబద్దమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగ స్వామ్య పై అవగాహన (స్వీప్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రండి ఓటేద్దాం అంటూ పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్య సౌధం నిర్మాణానికి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేసారు. ఈనెల 14 వ తేదీ వరకు ఓటరు నమోదు కార్యక్రమంజరుగుతోందన్నారు. ఇంకా ఎవరైన ఓటు నమోదు చేసుకోలేకపోతే సమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 7.70 లక్షల మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఎటపాక, కూనవరం మండలాల నుండి అనంతగిరి మండలం వరకు జిల్లాలో స్వీప్ కార్యక్రమం నిర్వహించి మారు మూల ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని చెప్పారు. ప్రలోభాలకు లోను కాకుండా కులం, మతంలను చూడకుండా విజ్ఞతతో ఓటు వేయాలని స్పష్టంచేసారు.పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట మాట్లాడుతూ ఎన్నికల పర్వంలో అందరూ పాల్గొని దేశానికి గర్వకారణంగా నిలవాలన్నారు. ఎన్నికల పర్వం దేశానికి గర్వమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ మే 13వ తేదీని గుర్తించుకోవాలని చెప్పారు.అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ తొంబై శాతం ఓటు నమోదు లక్ష్యంగా నిర్దేశించు కున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు సమకూర్చామని పేర్కొన్నారు. గత ఎన్నికలలో 70 శాతం ఓటు నమోదయ్యిందన్నారు. ప్రతీ



ఒక్కరూ ఓటు హక్కును వినియోగంచు కోవాలని కోరారు.అదనపు ఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ ఓటర్లందరూ నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పటిష్టమై భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఎవరూ ప్రలోభాలకు లోను కాకుండా ప్రజామ్యబద్ధంగా ఓటు వేయాలన్నారు. ఓటును అడ్డు కుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.రంప చోడవరం సబ్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఓటును వృదా చేయకుండా ఓటర్లుందరూ ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.ముందుగా జి.మాడుగుల, కె. కోడాపల్లి గ్రామాలకు చెందిన స్వయం సహాయ సంఘాల సభ్యులు కోలాటంతో అతిధులక స్వాగతం పలికారు. మహిళలు ఓటు హక్కు వినియోగం పై వేసిన రంగ వల్లులను అతిధులు తిలకించారు. ఉత్తమ రంగ వల్లులకు బహుమతులను అందజేసారు. ఆర్. లక్ష్మి, ఎన్.పద్మ, ఎస్. శ్యామల ప్రధమ, ద్వితీయ, తృతీయ బహమతులను సొంతం చేసుకున్నారు. అలరించిన సాంస్కృతిక కార్య క్రమాలు వివిద మహిళా సంఘాల సభ్యులు దీంసా నృత్యం, కోలాలటం నృత్యాలు ప్రదర్శించి అలరించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ కోలాటం ప్రదర్శనలో పాల్గొని సందడి చేసారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు కలెక్టర్ ధాత్రి రెడ్డి, డి. ఆర్. ఓ. పద్మావతి, ఎస్ డిసి వి.వి. ఎస్. శర్మ, డి.ఆర్.డి.ఏ. పి.డి. వి. మురళి, ఐ.సి.డి.ఎస్.పి.డి. సూర్య లక్ష్మి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

### కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటాం..
### చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తాం..జనసేన.. పిలుపు..



పాడేరు,ఏప్రిల్ 3,మేజర్ న్యూస్ :రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మహాకూటమి టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుంటామని జనసేన అరకు పార్లమెంట్ ఇన్చార్జి వంపురు గంగులయ్య పేర్కొన్నారు.బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేసిన వైసిపి అరాచక అవినీతి పాలనను అంతమొందించేందుకు అందరూ ఐక్యంగా,సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. మహా కూటమి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి పాడేరు నియోజకవర్గంలో కిల్లు రమేష్ నాయుడుని గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సన్నద్ధం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అంతం మొందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ ఐక్యతగా ఉండి ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఉమ్మడి కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేముందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు చట్టాలను కాలరాస్తూ నిరుద్యోగులను నిండా ముంచిన ప్రభుత్వాన్ని అంతం మొందించే వరకు తామంతా ఐక్యంగా పనిచేసే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ సమిష్టి కృషితో ఎటువంటి విభేదాలు లేకుండా ముందుకు సాగాలని కోరారు. బాబు వస్తే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలందరూ గమనించి బాబును ముఖ్యమంత్రి చేసే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి

### - ఉమ్మడి కూటమి అభ్యర్థి పైలా ప్రసాదరావు- విస్తృతంగా ఎన్నికల ప్రచారం



దేవరాపల్లి / కె. కోటపాడు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : ప్రజా ప్రభుత్వం కావాలంటే మాడుగుల అసెంబ్లీ,అనకాపల్లి పార్లమెంటు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిపించాలని మాడుగుల నియోజకవర్గ ఉమ్మడి కూటమి అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు కోరారు. కె కోటపాడు మండలంలోని గుల్లిపల్లి గ్రామం లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాదరావు బుధవారం ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రసాదరావుకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని తెలుగు దేశం. జనసేన. బీజేపీ కుటామిని గెలిపించాలని కోరారు. అసెంబ్లీకి తనను పార్లమెంట్ కు సీఎం రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన పెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో పాటు వైకాపా నిరంకుశ పరిపాలనలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు. పెంచిన ఆర్టీసీ చార్జీలు వైకాపా ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ ఎంపీపీ సబ్బవరపు రామునాయుడు, ఎ.కోడూరు సర్పంచ్ మేడిచర్ల సర్పంచ్ పూడి నారాయణమూర్తి, చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు,వెలగల పైడంనాయుడు,బోలెం బుల్లిదొర,బండారు నరసింహనాయుడు, కొట్యాడ నారాయణరావు,జోగ దేముడు,పిల్లల గంగునాయుడు,మొల్లి గోవింద్, మండల జనసేన అధ్యక్షుడు బాలిబోయిన సంతోష్, జనసేన నాయకులు కడుపుట్ల గంగరాజు, బొట్ట పాలవెల్లి, బిజెపి మండల అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు రాళ్లపల్లి దేముడు, ఎంపీటీసీ కసిరెడ్డి దేముడు బాబు, రాళ్లపల్లి శ్రీరామమూర్తి, తంగేటి శ్రీను, బండారు ప్రసాద్, కడుపుట్ల గంగరాజు, బడబడల నాగేశ్వరరావు, రాళ్లపల్లి చిన్న రామమూర్తి, వేచలపు రామానాయుడు, ఎర్రంశెట్టి నూకరాజు, డొంక రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు

### గంటాపై అలకలు వీడి ఏకతాటిపైకి వచ్చిన

# పద్మనాభం టీడీపీ నాయకులు

### ఐకమత్యంగా పనిచేసి గంటా విజయానికి కృషి



పద్మనాభం,ఏప్రిల్3,మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గానికి ఐదు సంవత్సరాల పాటు టీడీపీ ఇన్ చార్జిగా పనిచేసి కష్టకాలంలో ఉన్న టీడీపీని బలోపేతం చేసిన కోరాడ రాజుబాబుకి భీమిలి టక్కెటు అధిష్టానం ఇవ్వలేదని సంగతి అందరికీ తెలిసిన విషయమే. అయితే గంటాకి భీమిలి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కడంతో రాజుబాబు తమ వర్గీయులతో గత మూడు రోజుల నుండి గంటాకి వ్యతిరేకంగా ఆనందపురంలో ఏర్పాటు చేసిన సమావేశాలలో రాజుబాబుకి టిక్కెట్ ఇవ్వకపోతే సహించేదిలేదని కార్యకర్తలు టీడీపీని హెచ్చిరించారు. ఈ విషయం తెలిసిన అధిష్టానం పార్టీ అధికారంలోకి వస్తే రాజుబాబుకి సముచిత స్థానం కల్పిస్తారని చెప్పడంతో గంటాపై అలకలు వీడినట్లు పార్టీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు పద్మనాభం జంక్షన్ లో నాయకులు బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో రమణ మాట్లాడుతూ త్వరలో గంటా శ్రీనివాసరావు పద్మనాభం మండలంలో జరగనున్న ఎన్నికల ప్రచారంను విజయవంతం చేయాలని కోరారు. అయితే ఎన్నికల అధికారిల నుండి అనుమతి లేకపోవడంతో మండల అధికారులు ఈ సమావేశంను తిరస్కరించారు. దీంతో టీడీపీ నాయకుల సమావేశం అర్ధాంతరంగా ఆగిపోయింది. అలాగే అధికారులు నేరుగా ఇంటింటికి వెళ్లి పించనులు ఇవ్వాలని వారు తహాశీల్దారుకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లీలావతి, నాయకులు నందీశ్వరరావు, గంగరాజు, ఎర్రినాయుడు, కుమారరాజు, పైడినాయుడు, పైల శ్రీను, నగేషకుమార్, నల్లి గణేష్ పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకే మీ ఓటు.

### జగనన్నను మళ్ళీ సీఎమ్ చేయాలి.

### - ఎంపిపి సూరిబాబు.

అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని అక్కిరెడ్డిపాలెం పంచాయతీ ఉపాధి హామీ లబ్ధిదారులతో గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నారపిన్ని ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్లా%శీ%డ్ వాటర్ వేస్ అధారిటీ చైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి మలసాల నివేదిత, గంగుపాం నాగేశ్వరావు పాల్గొన్నారు. ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2014లో బూటకపు హామీలతో చంద్రబాబు నాయుడు గద్దెక్కారని ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అలాగే ఈసారి కూడా చంద్రబాబు పవన్ దొంగ హామీలతో మీ ముందుకు వస్తున్నారని చెప్పారు. మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 99% ఇచ్చిన హామీలను



నెరవేర్చారని మళ్లీ జగన్మోహన్ రెడ్డి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో కూడా ముందుకు తీసుకెళ్తారని చెప్పారు. ఇప్పటికే అక్కిరెడ్డిపాలెం పంచాయతీలో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అలాగే 40 కోట్లు రూపాయలతో సంక్షేమ పథకాలు అందించామని అందరికీ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ అమూల్యమైన రెండు ఓటు ముద్రలను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బోయిన్పల్లి వెంకట రఘు, నారపిన్నిఅప్పలనాయుడు, పంతం శ్రీనివాసరావు , అక్కిరెడ్డి అర్జున్, తిరి నందీశ్వరరావు, అక్కిరెడ్డి సత్తిబాబు, టమర్ల వెంకట అప్పారావు, ఆమెటి ధనలక్ష్మి, బోండా తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జేసీ సమావేశం



విశాఖపట్నం,ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్: ః తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆ నియోజకవర్గ ఆర్.వో., జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ బుధవారం తన ఛాంబర్లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓటు నమోదు ప్రక్రియ, పోలింగ్ బూత్ లలో సౌకర్యాలు, ఎన్నికల కోడ్ అమలు ఇతర అంశాలపై చర్చించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించామని, ఓటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి వచ్చే ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపుతున్నామని చెప్పారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓటేయండి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం,ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్: గత అయిదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమం చూసి ఓటు వెయ్యాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం 89 వ వార్డు లో వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి గోపి, ఇన్చార్జ్ దొడ్డి కిరణ్ లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన కొత్తపాలెం, సంతోష్ నగర్ ,నాగేంద్ర కాలనీలలో ఎన్నికల ప్రచార చేసారు. ముందుగా ఆడారి ఆనంద్ కుమార్ కి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పూలమాల వేసి, సాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు వింటూ వాటిపరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో ఆడారికి అడుగడుగునా జనం నీరజనాలు పలికారు. విజయం మీదే అంటూ స్థానిక మహిళలు దీవించారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కరపత్రాలు పంపిణీచేస్తూ, ప్రచారం లో ఆడారి జోరు పెంచారు. రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ ప్రభుత్వం వస్తే, రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని, దీనికి ప్రజల సహకారం కావాలని విజ్ఞప్తి చేసారు. వికలాంగులకు, వృద్ధులకు పింఛను నేరుగా ఇంటికి అందకుండా వాలంటీర్లను చంద్రబాబు ఉగ్రవాదులుగా పేర్కోవడం దారుణమని విమర్శించారు. నియోజకవర్గంలో



కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. కరోనా కష్ట కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకుందని గుర్తు చేసారు. ప్రచార కార్యక్రమానికి ముందుగా కొత్తపాలెం జంక్షన్ లో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం కోఆబ్జర్వర్ పేడాడ రమణ కుమారి, పిసిఎస్ చైర్మన్ అల్ల పైడి రాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మళ్ల శ్రీను,ఐతం శెట్టి కోటి, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమిలి మండలం లో ఇద్దరు వాలెంటర్స్ రాజీనామా

భీమునిపట్నం, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, రేఖవానిపాలెం గ్రామ పంచాయతీ మూలకుద్దు గ్రామ సచివాలయం లో గ్రామ వాలంటీరు గా విధులు నిర్వర్తించిన కుమారి జి ఉష, తే.28.03.2024 ది న తన వాలంటీరు విధులకు రాజీనామా సమర్పించి ఆమోదించవలసినదిగా కోరియున్నారు మరియు భీమునిపట్నం మండలం, మూలకుద్దు గ్రామ సచివాలయం పరిధి లో క్లస్టర్ 03 నందు గ్రామ వాలంటీరు గా విధులు నిర్వర్తిస్తున్న కొయ్య రామకృష్ణ, తే.03.04.2024 ది న తన వాలంటీరు విధులకు రాజీనామా సమర్పించి ఆమోదించవలసినదిగా కోరియున్నారు. వీరి ఇరువురి రాజీనామా లను ఆమోదిస్తూ, ఇకమీదట వారు గ్రామవాలంటీర్ విధులలో కొనసాగడం లేదని తెలియజేయడమైనది.

## తోక పార్టీలు ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోవైపు



అక్కయ్యపాలెం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ ఏకపక్ష ఓట్లతో తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని–44 వ వార్డు ఆత్మీయ సమావేశంలో కె కె రాజు తోక పార్టీలు ఒకవైపు ఉమ్మడిగా ఎన్నికల్లో పోటీ చేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సింగల్ గా పోటీ చేస్తుందని అయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా ఓట్లు సాధించి విజయకేతనం ఎగరవేసిందని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు.ఈ మేరకు జీవిఎంసీ 44వ వార్డు పరిధి అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు వద్ద వార్డు కార్పొరేటర్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు జీవిఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వార్డు ఎన్నికల కార్యాలయాన్ని కె కె రాజు బుధవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కె కె రాజు మాట్లాడారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పది నెలల కాలంలో ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి సంక్షేమాలకు పెద్దపీట వేశారన్నారు.గత ప్రభుత్వాల హయాంలో ఏ సమస్యకి శాశ్వత పరిష్కారం ఉండేది కాదని ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది అన్నారు.పేదరికం, కుల మతల మధ్య తారతమ్యం లేని విధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరువ చేశారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో విద్యను వ్యాపారం లా చేసి అకాడమీల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు. సమాజంలోని విద్యతోనే తగిన గౌరవం లభిస్తుందని భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్మించి అమ్మఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, విదేశీ విద్య కానుక ఇలా అనేక సంక్షేమ పథకాలతో విద్యార్థిని చదువుకు చేరువ చేశారని గుర్తు చేశారు.అదేవిధంగా అకాల మరణాలను అడ్డుకునేందుకు ఆరోగ్యశ్రీలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి ఐదు లక్షల వార్షిక ఆదాయం కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసే విధంగా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన వ్యాధులను సైతం ఆరోగ్యశ్రీలో చేర్చి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నేపథ్యంలో గడపగడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించే హక్కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన కు కల్పించారని అన్నారు. కార్యకర్తలు గర్వంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు , బాణాల తరుణ్, 44 వార్డు సీనియర్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు సురక్షితంగా భయటపడటం సంతోషం

**- సీఎంఓ తో మాట్లాడి నష్టపరిహారం వచ్చేలా చేస్తాం**
**- బడితలను కుటుంబాలకు అప్పజెప్పిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

విశాఖపట్నం,ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్: మూడు రోజుల క్రితం గల్లంతైన మత్స్యకారులు సురక్షితంగా తిరిగి రావడం ఆ కుటుంబాలకే కాదు.. స్థానిక ఎమ్మెల్యేగా ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం మత్స్యశాఖ కార్యాలయం వద్ద సురక్షితంగా తిరిగి వచ్చిన మత్స్యకారులను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిసి భరోసా కల్పించారు. వారు సముద్రంలో ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన ఫైబర్ బోటు, చేపల వల, జీవన భృతి కల్పించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా నష్టపరిహారం అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. మత్స్యకారులు గల్లంతయిన విషయం తెలిసిన వెంటనే ఎంపీ బొత్స ఝాన్సీ, మా నగర అధ్యక్షుడు కోలగురువులు, మత్స్యకార నాయకులు పి.సి అప్పారావు, తదితర నేతలతో కలిసి ఆ కుటుంబాలను పరామర్శించి ప్రాణాలతో తిరిగి తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చామన్నారు. అదేవిధంగా నేడు వారిని సురక్షితంగా ఆ కుటుంబాలకు



అప్పజెప్పడం మత్స్యకారుడుగా ఎంతో ఆనందం కలిగించిందన్నారు. మత్స్యకారులుగా పేదరికానికి తెగింపు ఉంటాదని, అదే ధైర్యంతో యువకులు ప్రాణాలతో బయటపడ్డారన్నారు. కోస్ట్ గార్డ్, నేవీఅధికారులు, పోలీసులు, , శ్రమించినప్పటికీ ఫైబర్ బోట్లకు జిపిఎస్ లేకపోవడం వల్ల ఐడెంటి చేయలేకపోయారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫైబర్ బోట్లకు కూడా ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే రక్షించుకునే విధంగా బొత్స ఝాన్సీ నేతృత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జిపిఎస్ లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు

# సీనియర్ సిటిసిన్స్‌తో కొణతాల ఆత్మీయ కలయిక



అనకాపల్లి, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్: అనకాపల్లి స్థానిక జార్జి క్లబ్ ఆవరణలో కర్రి రమేష్ మెమోరియల్ భవనంలో బుధవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నేను కూడా మీ సీనియర్ సిటిజన్స్ లో భాగస్వామి అయ్యే సమయంలో అదృష్టవశాత్తు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఒక కూటమిగా ఏర్పడటం, పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నా యొక్క ఆలోచనలకు దగ్గరగా ఉండడంతో జనసేన పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ విశ్రాంతి సమయంలో యోగ, ప్రాణ హీలింగ్ వంటివి రోజు మనం చేసే దిన చర్యలో భాగంగా మలుచుకుంటే ఆరోగ్యం చాలా బాగుంటుందని అన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్గా మార్చేసాడని, ఎక్కడ చూసినా యువత గంజాయికి, మద్యానికి, డ్రగ్స్ కి అలవాటు పడి తప్పుదోవ పడుతున్నారని, దానికి తల్లిదండ్రులుగా మనం మన బాధ్యతగా మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి రోజు పిల్లలతో కొంత సమయాన్ని కేటాయించి వారితో ఆనందంగా గడపాలని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల పిల్లలకు తప్పు దోవ పట్టే ఆలోచన రాదని అలాగే ఉద్యోగ పదవీ విరమణ చేసిన మీరు విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే విధంగా కాలేజీలకు వెళ్లి ఒక గంట అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ కాశీ, ఎస్. ఎఫ్. ఐ.సత్యనారాయణ, గౌరీ పతి మాస్టర్, స్వామి మాస్టర్, బొడ్డేద శేషు, కె.ఎం.నాయుడు, ఆడారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనావళిపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కే హేమలత

**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ దిశా నిర్దేశం మేరకు చివరి ఘట్టం ముగిసే వరకు ఎన్నికల నియమావళి పాటింపు పై అధికారులు స్పష్టత కలిగి ఉండి నిర్ణయాలు తీసుకోవాలని ఉపేక్షకు తావులేని నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం ఆర్డీవో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కే హేమలత సూచించారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో సెక్టార్ అధికారులతో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేస్తూ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎక్కడ డివియేట్ కాకూడదని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా లోటు పాటు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్



వినియోగంపై దిశా నిర్దేశం చేస్తూ ముందుగా ప్రిసైడింగ్ అధికారులు ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ముందుకు పోవాలని పై అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## అవగాహన సదస్సులో సిఐ వెంకటేశ్వరరావు వెల్లడి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** దేశ, రాష్ట్ర భవిష్యత్తులను దిక్సూచి కానున్న ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు ఓటర్లకు దిశా నిర్దేశం చేశారు. మండలంలోని చిన్న బత్తివలస పంచాయతీలో ఎన్నికల్లో ఓటర్లు అనుసరించాల్సిన విధానంపై అవగాహన సదస్సు మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ రాష్ట్ర ఎన్నికలు భవిష్యత్తుకు దిక్సూచి వంటివని ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఏ ఒక్కరూ గొడవలకు దిగిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సన్యాసినాయుడు కూడా పాల్గొన్నారు.

# ఒక్కచాన్సుతోప్రజలను మోసగించిన జగన్ రెడ్డి

## టిడిపి అభ్యర్థి కోండ్రు

**వంగర, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** ఒక్క చాన్సుతో సీఎం జగన్ రెడ్డి ప్రజల నడ్డి విరిచారని రాజాం నియోజక వర్గ తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమో హన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలంలో బుధవారం నాడు నీలయ్యవలస, పటువర్ధనం, భాగేమ్మపేట, శ్రీహరిపురం, శ్రీహరిపురం ఆర్. ఆర్. కాలనీ పంచాయతీలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఓటర్ల ను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థులకు సైకిల్ గుర్తుల పై ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.భావితరాల భవిష్యత్తు, యువతీ యువకుల భవిష్యత్తు బాగుపడాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడు తోనే సాధ్యం అని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ రద్దుచేసిన 100 సంక్షేమ పథకాలను చంద్రబాబు పునరుద్ధరిస్తారని అన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్‌అన్నారు.రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదని ఏ గ్రామం కెళ్లినా వైసీపీ పాలనలోని ఐదేళ్ల ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందన్నారు.జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు అని మండిపడ్డారు.అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని సీఎం జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల ప్రచారంలో ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు,మహిళలు మంగళ



హారతులతో ఘనస్వాగతం పలికారు. తెదేపా అధినేత చంద్రబాబు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్ లపై ప్రజలకు వివరించారు. తెదేపా, బిజేపీ,జనసేన కూటమితో వైసీపీ ప్రభుత్వం కనుమరుగవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు,పిన్నింటి మోహన రావు,ఉదయాన మురళీ కృష్ణ,ఎలుకల దుర్గా ప్రసాద్, బలిజి రెడ్డి శ్రీను, బెజ్జి పురపు త్రినాథ,బీ. గోవిందరావ, నల్ల పరుశు రాం నాయుడురెడ్డి గోపాల నాయుడు, వేగి రెడ్డి మురళీ,చిరంజీవి నాయుడు, లచ్చు భక్త కృష్ణ మూర్తి,సీమల సత్యన్నారాయణ, కృష్ణ, నియోజక వర్గ ఎస్ సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి,ఆవు తిరుపతి,ఆర్ .గణపతి, జయరాం, పట్నాల కృష్ణ, పొట్నూ రు విష్ణు,సూర్యం,లక్ష్మణదుప్పల పూడి శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్



**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** పార్వతీపురం పట్టణం బెలగాం ప్రాంత వాసులు హైకోర్టు న్యాయమూర్తి చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఆదినారాయణ దంపతులు బుధవారం దుస్సాలవతో సన్మానించి గౌరవించారు. న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్ స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా వీధిలోని వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సమయంలో అందుబాటులో ఉన్న బెలగాం వాసులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది.

# జనానికి అండగా జగన్ ప్రభుత్వం

## - సంక్షేమం, అభివృద్ధి కి మద్దతు పలకండి
## - ఫ్యాను గుర్తుకే ఓటేయండి..
## ఎమ్మెల్యే అలజంగి పిలుపు

**పార్వతీపురం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి సంక్షేమ పథకాల కొనసాగింపునకు మరింత ముఖ్యంగా పరిపాలనా వికేంద్రీకరణ ఆర్జీలు దేశంలోనే రాష్ట్రాన్ని సముచిత స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను సజీవంగా కొనసాగించి మరింత అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అలజంగి జోగారావుకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరాలను తీర్చుతూ అందరి కుటుంబాలలో ఒకటిగా నిలిచిన జోగారావు అనే నన్ను మరో మారు ఎమ్మెల్యేగా ఎంపిక చేసి శాసనసభకు పంపాలని అభ్యర్థించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఉదయం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేపట్టి ఇంటింటా ప్రజలను కలుసుకొని కష్టసుఖాలను అడిగి తెలుసుకుని మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా పట్టణంలోని 2,28 వార్డులకు చెందిన పురవీధుల్లో ఇంటింట ప్రచారాన్ని కొనసాగించి ముందుకు వెళ్లారు. వీధుల్లో ప్రజలు హారతులతో స్వాగతం పలికి తమ ఆదర అభిమానులను ప్రియతమ నాయకులు జోగారావు పై పూల రూపంలో చల్లుతూ నడవడంతో ఎమ్మెల్యే జోగారావు పులకించిపోయారు. పలు సందర్భాల్లో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు కుటీల కుతంత్రాల విపక్షాల త్రయానికి జగన్మోహన్ రెడ్డికి అలాగే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల పోరుగా



అభివర్ణించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి విపక్షాల మాయమాటలకు నమ్మి మోసపోవద్దని మరోమారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. వైయస్ జగన్ పాలనలోనే సంస్కరణ ప్రభుత్వం ఏర్పడిందని అందులో భాగంగానే పింఛన్లు రైతు భరోసా జగనన్న చేయూత ఆసరా డ్వాక్రా అక్కచెల్లెములకు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలతో పాటు విద్యా వైద్య రంగాల అభివృద్ధికి నాడు నేడు కార్యక్రమాలు అమల్లోకి తెచ్చామని గుర్తు చేశారు. మరో మరో అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృ ద్ధి మరింత చేపట్టి సదా మీ సేవలో వర్ధిల్లుతానని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ లు, హిందూపూర్ గుణేశ్వరరావు, కాపు సంక్షేమ సంఘం డైరెక్టర్ మజ్జి నాగమణి ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిల్ సభ్యులు కోరాడ నాని మజ్జి శశికర్, గొర్ల మాధవరావు సచివాలయ కన్వీనర్ ఆల్తి విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఎస్ శ్రీనివాసరావు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ప్రజలు వెంటరాగా కార్యక్రమం జరిగింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**రామభద్రపురం, ఏప్రిల్ 3, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో వారికి తోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ రావు బుధవారం అకస్మాకంగా తనిఖీ నిర్వహించారు ముందుగా ఎలక్ట్రానిక్ హెల్త్ రిజిస్టర్‌ను పరిశీలించి ఓపి ఎంతమంది వస్తున్నారు అడిగి తెలుసుకు న్నారు ప్రధానమంత్రి మాతృత వందన యోజన కింద పి.హెచ్ లో ఎన్ని డెలివరీలో జరిగాయని ఏ లక్షలను ఎంతవరకు అధిగమించారని అడిగి తెలుసుకున్నారు ఈ ఏడాది 100 పెసవాలు చేయవలసి ఉండగా ఇప్పటివం కు 70 ప్రశ్నలు చేశామని వైద్య అధికారి రతన్ దీపక్ తెలిపారు అలాగే పిహెచ్ లో ఉన్న మందులు ఇతర సమస్యలపై డిఎంహెచ్వో ఆరా తీశారు ఈ తనిఖీల్లో స్టాఫ్ నర్స్ కే సుజాత పాల్గొన్నారు.